ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 14, మే 2026 16 పేజీలు





# కంఠంలో ప్రాణం ఉన్నంత వరకూ.. ప్రజలకు సేవ చేస్తా..

శ్రీరాముని దయ, తల్లిదండ్రుల ఆశీస్సులు, జిల్లా ప్రజల దీవెనలతోనే రాజకీయాల్లో ఉన్నా...

ఆస్తులు సంపాదించలేదని కుటుంబ సభ్యులు నుంచి ఒత్తిడి ఉన్నా ప్రజలకు సేవ చేస్తూనే ఉంటా.....

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...

తుమ్మల అంటేనే ఒక ప్రత్యేక బ్రాండ్...

తుమ్మల అభినందన సభలో కూనంనేని, గుమ్మడి,భాగం ఏలూరి, తదితరులు ....

తుమ్మల 40 ఏళ్ల రాజకీయ అభినందన సభకు భారీగా హాజరైన ప్రజలు....

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని,తాను ఏ పదవిని ఆశించి రాజకీయాలలోకి రాలేదని భగవంతుని దయ, జిల్లా ప్రజల ఆశీస్సులతో తాను పదవులు అనుభవించి ప్రజలకు సేవ చేసానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు 45 ఏళ్ల రాజకీయ జీవితంలో 40 సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా, అందులోనూ 20 సంవత్సరాలు నలుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా పనిచేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఖమ్మంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన అభినందన సభలో తుమ్మల పాల్గొని మాట్లాడారు. శ్రీరామచంద్రస్వామి ఆశీస్సులతో తన తల్లిదండ్రుల దీవెనలతో కుటుంబ సభ్యుల సహకారంతో ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించిందన్నారు. తాను ఆస్తులు సంపాదించలేదని కుటుంబ సభ్యుల నుంచి విమర్శలు ఉన్నప్పటికీ ప్రజలకు సేవ చేశాననే సంతృప్తి ఉందన్నారు. తాను ఏ పార్టీలో ఉన్నా,ఏ ముఖ్యమంత్రి వద్ద పనిచేసినా

2వ పేజీలో...





2వ పేజీలో...

# ఇందిర ఇళ్లను సద్వినియోగం చేసుకోండి

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి, మే 13 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని ఎస్సీ, బీసీ కాలనీ నందు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఎస్సి, బిసి కాలనీ కి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు రాలు అందిమళ్ల నాగరాణి గృహ ప్రవేశం కు హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లబ్ధిదారురాలుకు నూతన వస్త్రాలను అందజేశారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారురాలు నాగరాణి సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే,ఆచార్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, అన్నదాన కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. అంతేగాక, మండలం లోని వివిధ గ్రామాల పలు కుటుంబాలను ఆయన సందర్శించి నూతన వధువరులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు,



2వ పేజీలో...

# మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి

కలెక్టర్ అంకిత్ ఆదేశం

రవాణా, గన్నీ బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూడాలి

క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

రైతులకు ఇబ్బంది కలిగితే సహించేది లేదు: అధికారులకు హెచ్చరిక



ఇల్లందు, మే 13,ప్రభాతవార్త

జిల్లాలో మొక్కజొన్న రైతులకు ఎలాంటి కష్టాలు కలగకుండా, కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీతో పాటు చల్లసముద్రం, టేకులపల్లి, బోడు ప్రాంతాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా

# కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తా

### మొదటి పేజీ తరువాయి..

వారి అభీష్టం మేరకే పని చేశానని, ప్రజలకు ఏ అవసరం వచ్చినా తన అనవసరంగా భావించి సేవ చేశానని తుమ్మల తెలిపారు. తన జీవితాంతం ప్రజల కోసమే పనిచేస్తానని, కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తుమ్మల కన్నీరు పెడుతూ వ్యాఖ్యానించడం జరిగింది. అంతకుముందు కొత్తగూడెం శాసనసభ్యులు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూణంనేని సాంబశివరావు మాట్లాడుతూ తుమ్మల వ్యక్తిత్వం ప్రత్యేకమ న్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలో తనకంటూ ఒక పేరు సంపాదించిన వ్యక్తి తుమ్మలని, ఆయన ముక్కుసూటితనం, నీతి, నిజాయితీ ప్రజల్లో చెరగని ముద్ర వేసిందన్నారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే,,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు తనకు 40 ఏళ్ల నుండి పరిచయమైన వ్యక్తి అని ప్రజలకు సేవ చేసే అదృష్టం అందరికీ రాదని అది వచ్చినప్పుడు దానిని సార్ధకత్వం చేసుకోవాలని తుమ్మల అనేవారు అని గుర్తు చేశారు.ప్రజల పనుల నిమిత్తం ఎప్పుడు తుమ్మల దగ్గరికి వెళ్లిన ఆ పనిని వెంటనే చేసి పెట్టే వారిని గుమ్మడి నరసయ్య అన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ తుమ్మల క్రమశిక్షణ,వ్యక్తిత్వం,సేవ చేసే గుణం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. ఉద్యోగుల సమస్యలపై తాము ఎప్పుడూ వెళ్లివినతి పత్రం ఇచ్చిన అందులో న్యాయం ఉంటే వెంటనే పరిష్కరించమని తన సిబ్బందిని ఆదేశించే వ్యక్తి తుమ్మల నాగేశ్వరరావు ఒక్కరే అని ఏలూరి పేర్కొన్నారు.సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు భాగం హేమంతరావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి లక్ష్యంగా తుమ్మల పనిచేశారని అన్నారు. తన గ్రామం ముతాపురం లిఫ్ట్ కి



ఇరిగేషన్ అనుమతులు ఇచ్చి ప్రారంభించిన వ్యక్తి తుమ్మలని పేర్కొన్నారు. ఆ లిఫ్ట్ వలన ఈరోజు



ఆ ప్రాంతం సస్యశ్యామలంగా మారిందని భాగం గుర్తు చేశారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మోలానా మాట్లాడుతూ తుమ్మల అంటేనే ఒక ప్రత్యేకత ఉంది అని అన్నారు. పార్టీలు ఏదైనా ప్రజల అవసరాలను మాత్రమే గుర్తించి పని చేసిన వ్యక్తి తుమ్మల నాగేశ్వరరావు అని మోలానా అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రామనాథ మాట్లాడుతూ తనకు వ్యక్తిగత రాజకీయంలో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి తుమ్మల అని అన్నారు. ఆయన వలన అనేక పదవులను అనుభవించి ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించిందని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు అంటేనే ఒక బ్రాండ్ అని అన్నారు. ఆయన ద్వారా క్రమశిక్షణ సమయపాలన ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలని విధానాలను తెలుసుకుంటున్నాను అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఆయన చెప్పే మాటలు తనకు ఎంతో నచ్చుతాయని రాయల పేర్కొన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గడిపల్లి కవిత మాట్లాడుతూ తాను టీచర్గా పని చేస్తున్న సమయంలో తెలుగుదేశం పార్టీలోకి తీసుకువచ్చి తనకు జడ్పీ చైర్మన్ పదవిని ఇచ్చి ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కలిగించిన వ్యక్తి తుమ్మల నాగేశ్వరరావు అని ఆమె అన్నారు. మడి ఖమ్మం జిల్లాలో ఏ అభివృద్ధి పనిని చూసిన తుమ్మల నాగేశ్వరరావు కనిపిస్తారని పేర్కొన్నారు. ఇంకా ఈ సభలో ఆయనతో చదువుకున్న వారు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రసంగించారు. భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు... రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఖమ్మం కాంగ్రెస్ కార్యకర్తలు భారీ స్వాగతం పలికారు. ఖమ్మం బైపాస్ రోడ్డు రాపర్తి నగర్ నుండి డిగ్రీ కళాశాల మైదానం వరకు కోలాటం నృత్యలతో తో భారీ మోటార్ సైకిల్ ఆటో ర్యాలీ నిర్వహించి తుమ్మల నాగేశ్వరరావుకి ఘన స్వాగతం పలికారు ఓపెన్ టాప్ జీబులో తుమ్మల అభివాదం చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కళాశాల మైదానంలో పేద పండితుల ప్రత్యేక స్వాగత పూజలతో తుమ్మలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాజీ మేయర్ పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### మొదటి పేజీ తరువాయి..



కొనుగోలు, నిల్వ, లోడింగ్ మరియు రవాణా అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. అదనపు వసతుల ఏర్పాటుపై దృష్టిఇల్లందు మార్కెట్ యార్డులో నిల్వ ఉన్న 54 వేల బ్యాగుల మొక్కజొన్నను చూసిన కలెక్టర్, లోడింగ్ వేగవంతం చేయడానికి స్థానిక కూలీలను అదనంగా నియమించుకోవాలని సూచించారు. నిల్వ స్థలాల కొరత రాకుండా గిరిజన భవనాలు, ఫంక్షన్ హాళ్లు, పాఠశాల గదులను ప్రత్యామ్నాయంగా వాడుకోవాలని ఆదేశించారు.రైతుల సమస్యలపై తక్షణ స్పందన చల్లసముద్రం మరియు బోడు కేంద్రాల్లో రైతులు తమ గోడును కలెక్టర్కు వినిపించారు. గన్నీ బ్యాగుల కొరత, లారీల రాకలో జాప్యం వల్ల రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందిస్తూ మార్క్ ఫెడ్ అధికారులతో మాట్లాడి వెంటనే 50 వేల గన్నీ బ్యాగులను సరఫరా చేయాలని ఆదేశించారు.రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని తగినన్ని లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు.మూడు రోజులుగా ట్రాక్టర్లలో వేచి ఉన్న మొక్కజొన్నను వెంటనే కొత్తగూడెం మార్కెట్ యార్డుకు తరలించాలని అధికారులను ఆదేశించారు.గోదాముల వినియోగంపై స్పష్టటేకులపల్లిలో నిల్వ ఉన్న సుమారు 1.50 లక్షల బ్యాగుల తరలింపుపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపారు. పెట్రాల చిలక గ్రామంలో ఉన్న సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములను (10 వేల మెట్రిక్ టన్నుల సామర్థం) తక్షణమే అనుమతులు పొందివినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు రవాణాలో ఇబ్బందులు సృష్టిస్తున్న ట్రాన్స్ పోర్టర్లపై చర్యలు తీసుకోవాలని టేకులపల్లి పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందు బాటులో ఉండి, ప్రతి గింజను కొనుగోలు చేసే వరకు బాధ్యతగా పనిచేయాలని హెచ్చరిం చారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయాధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి నరేందర్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాం బాబు, పిఏసిఎస్ చైర్మన్లు మెట్ల కృష్ణ, సురేం దర్‌రావు, తహసీల్దార్లు సూర్య నారాయణ, వీరభద్రం, అధికారులు పాల్గొన్నారు.

# ఇందిర ఇళ్లను సద్వినియోగం చేసుకోండి

### మొదటి పేజీ తరువాయి..

ఆచార్లగూడెం సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, రేగూరి హనుమంతరావు, రేగూరి వాసవి, పుసుపులేటి ఉపేందర్, పసుపులేటి శ్రీలత, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, నంబూరి రామారావు, మట్టా దుర్గా ప్రసాదరెడ్డి, జెర్రిపోతుల సత్యనారాయణ, వంగవీటి పవన్, వినోద్, రాయపూడి రోహిత్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను నివారించాలి

## వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్

## వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, మే 13 ప్రభాతవార్త:




రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక దృష్టి సారించిన తెలంగాణ రాష్ట్ర డిజిపి సి.వి.ఆనంద్ బుధవారం జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, అదనపు డీసీపీలు, ఏసీపీ/డిఎస్పీ లు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ... బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో,పరస్పర సహకారంతో జరుపుకునేలా పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రార్థనా స్థలాలు, ఈద్గాలు, మసీదులు, ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పండుగ రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, వాహన రాకపోకలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఈద్గాల వద్ద పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపులు, అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు లేదా వదంతులు వ్యాప్తి చెందకుండా సైబర్ మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని డిజిపి సూచించారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం వచ్చినా వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాకుండా మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులతో ముందస్తుగా సమావేశాలు నిర్వహించి సామరస్య వాతావరణంలో పండుగను జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల పర్యవేక్షణతో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన చెక్పోస్టులలో 24/7 సిబ్బంది విధులు నిర్వహించాలని,పోలీస్ సిబ్బంది,మునిసిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమన్వయం పాటిస్తూ విధులు నిర్వహించాలని తెలిపారు. పండుగ విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,ఎక్కడైనా చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని డిజిపి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఎస్పీతో పాటు కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తుకు పరిష్కారం..

**వారంనుంచి మూడు నెలల్లో చర్యలు..**

**జూన్ 2 నుంచి రెండవ విడత**

**ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభం**

**పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి**

**ఎలాంటి లీకులు లేకుండా 70వేల ఉద్యోగాలు భర్తీ**

**ధరణి, సాదా బైనామా సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తాం**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కూసుమంచి మండలం జీళ్లచెరువు ప్రజాదర్బార్ లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**

*కూసుమంచి, మే13 (ప్రభాతవార్త) :*

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని, ప్రతి దరఖాస్తు జవాబుదారీ తనంతో మూడు నెలల్లోగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కూసుమంచి మండలం జీళ్లచెరువులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే అధికారులను ప్రజల వద్దకు పంపించి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని చెప్పారు. ఇప్పటివరకు 10 క్లస్టర్ల కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తుపై అధికారులకు పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని, మరికొన్ని సమస్యలకు కొంత సమయం పట్టవచ్చని తెలిపారు. అయితే ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం మూడు నెలల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులను ఆదుకునేందుకు 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసాను ఎకరాకు 12 వేల వరకు పెంచామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ, సన్న వడ్లకు ఎంఎస్పీతో పాటు క్వింటాల్‌కు 500 బోనస్ కూడా అందిస్తున్నామని చెప్పారు.

**పేదల సంక్షేమం మరిచిన గత ప్రభుత్వం.**

.గత పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభమవుతుందని, అనంతరం మూడవ, నాల్గవ విడతల ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులే ఎక్కువ..**

ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, గత ప్రభుత్వం ఇళ్లు నిర్మించకపోవడమే దీనికి కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుండటంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఓ వికలాంగుడు తనకు ట్రైసైకిల్ కావాలని మంత్రికి విన్నవించగా స్పందించిన మంత్రి వెంటనే ట్రైసైకిల్ తెప్పించి వికలాంగునికి అందించారు.

**ధరణి సమస్యలన్నీటికీ పరిష్కారం..**

ధరణి సమస్యలన్నింటినీ భూ భారతి ద్వారా పరిష్కరిస్తామని, సాదా బైనామా దరఖాస్తులను కూడా ప్రభుత్వం అర్హత ప్రకారం పరిష్కరిస్తుందని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజులలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు. ఇప్పటికే కూసుమంచి మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశామన్నారు. ప్రతి ఇంచును సర్వే చేసి లెక్క తేలుస్తామన్నారు.నిరుద్యోగుల సంక్షేమాకి కట్టుబడి ఉన్నాం..నిరుద్యోగ యువతకు 70 వేల ఉద్యోగాలు కల్పించామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి, ఎలాంటి లీకులు లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

**నీట్ పేపర్ లీక్ కేంద్రం వైఫల్యమే.**

.డబుల్ ఇంజన్ సర్కారు రాష్ట్రాల్లో జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీక్ కారణంగా దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తెలంగాణలో సుమారు 70 వేల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్‌కు కారణమైన వారిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో గ్రూప్ పరీక్షల పేపర్ లీకులు, ఇంటర్ మూల్యాంకన లోపాల కారణంగా అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి, ఎలాంటి లీకులు లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చేసి 70 వేల ఉద్యోగాలు కల్పించామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రతి దరఖాస్తు సమస్యల పరిష్కారానికి నిరంతర ఫాలోఅప్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు కూడా సహకరించి తమ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై తమ కుటుంబానికి సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ రహిత రుణాలు అందడంతో ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతోందని మహిళలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.








## గుర్తుతెలియని వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి

*బోనకల్, ప్రభాతవార్త:*

ఖమ్మం జిఆర్పి పోలీస్ పరిధిలోని బోనకల్ మోటమర్రి రైల్వే స్టేషన్ల మధ్యన అప్లైలో సుమారు వయసు 30 సంవత్సరాలు ఉండవచ్చును గత రాత్రి గుర్తుతెలియని రైలు నుండి జారిపడి మృతి చెందినాడు మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు మృతుడి దగ్గర కొన్ని వేసుకునే బట్టలు సంచి మీద మాత్రం హిందీ అక్షరాల్లో రాసి ఉన్నది మృతుడు సుమారు అయిదు అడుగుల 4 అంగుళాలు ఉండవచ్చును నలుపు రంగు కలిగి ఉన్నాడు ఖమ్మం జిఆర్పి పోలీస్ ఆర్పీఎఫ్ పోలీస్ వారు ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని ఘటనా స్థలం నుండి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మాసరికి తరలించుట కొరకు ఖమ్మం చెందిన అన్నం ఫౌండేషన్ సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ తో బోనకల్లు మోటమర్రి రైల్వే స్టేషన్ల మధ్య ఘటనా స్థలం మృతదేహం వద్దకు చేరుకొని పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని పరిశీలించి తదుపరి కర్రకట్టుకొని మృతదేహాన్ని మారు రెండు కిలోమీటర్ల మేర మోసుకొని రోడ్డు దాకా వచ్చి అక్కడనుండి అంబులెన్స్ లో ఖమ్మం వైద్యశాల మార్చికి మృతదేహాన్ని తరలించి భద్రపరచడం జరిగినది ఈ కార్యక్రమంలో రైల్వే పోలీస్ వారుతో పాటు అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## కబేళాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న 122 పశువులు పట్టివేత,.....

**లారీ సీజ్ చేసిన పోలీసులు..**

*చంద్రుగొండ.ప్రభాతవార్త*

కబేలాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న 122 పశువులను స్థానిక పోలీసులు చాకచక్యంగా పట్టుకొని గోశాలల తరలించి కొంతమంది వ్యక్తులను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చంద్రుగొండ ఎస్సై



శివరామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఒరిస్సా రాష్ట్రం నవరంగాపూర్ నుంచి హైదరాబాదు కబేలాలకు తరలించేందుకు కొంతమంది వ్యక్తులు పన్నాగం పన్నారు. అందులో భాగంగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామంలో పశువులను డంపు చేశారు. ఇదే విషయం చంద్రగొండ పోలీసులకు నమ్మదగిన సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించగా పోలీసులకు 122 పశువులు లభ్యమయ్యాయి అందులో 44 ఆవులు 78 ఎద్దులు ఉన్నాయని వాటన్నిటిని స్వాధీనం చేసుకొని పాల్వంచలోని గోశాలకు తరలించామని తెలిపారు. చంద్రుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలుశిక్ష

*భద్రాచలం, మే 13ప్రభాతవార్త*

మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన ఓ వ్యక్తికి జైలు శిక్ష ఖరారు చేస్తూ భద్రాచలం ప్రథమశ్రేణి న్యాయాధికారి శివనాయక్ బుధవారం తీర్పు వెల్లడించారు. చర్ల పోలీసు స్టేషన్‌లో 2015లో కొత్తపల్లి గ్రామంకు చెందిన లంజిపల్లి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఓ మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో విచారణ ముగియడంతో ఏడాది జైలు శిక్ష, రూ.1000 జరిమాన విధిస్తూ తీర్పును వెల్లడించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ శ్రీనివాస్ వాదనలు వినిపించారు.

## బంగారు పతకాలు సాధించిన బాలభారతి విద్యార్థులు

*తల్లాడ, మే 13, ప్రభాతవార్త*

స్థానిక బాలభారతి విద్యాలయం విద్యార్థులు భగవద్గీత కంఠస్థ ఆన్‌లైన్ పోటీలలో బంగారు పతకాలు సాధించారు. కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌లో గల గణపతి సచ్చిదానంద స్వామి పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో కె. వేదార్య, వి. శ్యామ శతాక్షి, పి. కార్తికేయ, టి.గ్రీషిత, ఆర్. రాజి, వి. రామ్మోహన్‌రెడ్డి, ఆర్. రేష్మిత, కె. హేమాన్వి తలు బంగారు పతకాలు సాధించిన వారిలో ఉన్నారని కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఉపాధ్యాయులు సునీత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈఓ దామోదర ప్రసాద్ అభినందించారని తెలిపారు.

# గోదావరి స్నానాల రేవు వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలోని పవిత్ర గోదావరి నది స్నానాల రేవు వద్ద ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. గోదావరి తీరంలో హనుమాన్ మాల ధారణలో ఉన్న ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడు సుమారు 30 ఏళ్ల పైన వయస్సు కలిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. సదరు వ్యక్తి గోదావరిలో పుణ్యస్నానం ఆచరిస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. నీటిలో స్నానం చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఫిట్స్ (మూర్ఛ వ్యాధి) రావడమే మృతికి కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. అయితే, నీటిలో మునిగి మరణించారా లేక అనారోగ్య సమస్యతో ప్రాణాలు కోల్పోయారా అనే విషయాలు ఇంకా స్పష్టం కావాల్సి ఉంది. నది వద్ద మృతదేహాన్ని గమనించిన భక్తులు మరియు స్థానికులు తక్షణమే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఏరియా



ఆసుపత్రికి తరలించారు. మృతుడు హనుమాన్ మాల ధరించి ఉండటంతో, ఆయన ఏ ప్రాంతం నుండి వచ్చారు? వివరాలేమిటి? అనే కోణంలో పోలీసులు విచారణ ప్రారంభించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించకపోవడంతో అపరిచిత వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయన చేతి పై వినాయకుడి పచ్చబొట్టు, గుండెలపై శివయ్య



పచ్చబొట్టును గుర్తించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు.

## పండితాపురం పశువుల సంత ను సందర్శించిన డిపిఓ

**కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయతీ పరిధిలోని పండితాపురం కృష్ణ ప్రసాద్ పశువుల సంతను జిల్లా పంచాయతీ అధికారి జి.రాంబాబు





బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంత నిర్వహణ తీరుతెన్నులను, సదుపాయాల కల్పనను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు సూచనలు కూడా సిబ్బందికి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. రవీందర్, ఎంపీఓ మల్లెల రవీందర్, సర్పంచ్ దారావత్ అనురాధ, ఉప సర్పం చ్ మేకల మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి జి.శంకర్, పంచాయతీ సిబ్బం ది, రైతులు పాల్గొన్నారు.

## కామేపల్లి వైద్యశాలను సందర్శించిన డిఐఓ డాక్టర్ సంపత్

**హెచ్ పి వి వ్యాక్సిన్ పట్ల సంతృప్తిని వ్యక్తం చేసిన ఇమ్యునైజేషన్ అధికారి**

**కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:**





కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సంపత్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాధి నిరోధక టీకాలు, హెచ్ పి వి వ్యాక్సినేషన్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మాతృ మరణాల ను, శిశు మరణాలను తగ్గించుట కొరకు తీసుకోవాల్సి న జాగ్రత్తలను వైద్య సిబ్బంది కి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక, డాక్టర్ రంజిత్ కుమార్, హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు, జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ కు చెందిన హెచ్ఈవో వెంకట్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రాధాకృష్ణ, ఏఎన్ఎంలు వెంకటరమణ, హేమ లత, రాధిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలు వెంటనే కొనుగోలు చేయాలి

**సీపీఎం, తెలంగాణ రైతు సంఘం నాయకులు**

**కూసుమంచి, మే 13 (ప్రభాతవార్త) :**
మండల వ్యాప్తంగా మొక్కజొన్న, వరి పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సీపీఎం, తెలంగాణ రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. బుధవారం మండలంలోని జీళ్ళ చెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్ రెడ్డికి రైతుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. మండల వ్యాప్తంగా మొక్కజొన్న, వరి పంటలను కొనుగోలు



చేయాలని మండలానికి అధిక లారీలను పంపించి ధాన్యాన్ని తరలించాలని, గోడౌన్స్ దగ్గర హమాలీల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ గోడౌన్స్ లేని పక్షంలో కళ్యాణ మండపాలు, పాత ఇండస్ట్రీస్ ను ప్రభుత్వం అద్దెకు తీసుకొని, రైతుల ధాన్యం తరలించాలని, ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజుల వ్యవధిలోనే రైతులకు కు డబ్బులు జమ చేయాలని మా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు బిక్కసాని గంగాధర్, కేశవాపురం గ్రామ సీపీఎం కార్యదర్శి బెల్లం నాగేశ్వరరావు, సీపీఎం నాయకులు రూప్లా నాయక్, పాల్గొన్నారు.




## విద్యార్థుల నమోదులో సర్పంచ్ లు భాగస్వాములు కావాలి

**ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్యా బోధన**

**ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యార్థులకుమెరుగైన సదుపాయాలు**

**ఉత్తమ ఫలితాల సాధనలో జిల్లాలోనే కామేపల్లి మండలం ఆదర్శం**

**ఆధునిక విద్యా కార్యక్రమాలపై సర్పంచ్ లు అవగాహన అలవర్చుకోవాలి**

**వర్క్ షాప్ లో ఎంపీడీవో రవీందర్, తాసిల్దార్ సుధాకర్, ఎంఈఓ వెంకట్ పిలుపు**

**కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను గణ నీయంగా నమోదు చేసేందుకై సర్పంచ్ లు భాగస్వాములు కావాలని ఎంపీడీవో జీ.రవీందర్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంఈఓ జి.వెంకట్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా బుధవారం కామేపల్లి ప్ర భుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన సర్పంచ్ల వర్క్ షాప్ లో వారు పాల్గొని ప్రసంగించారు. ఐ ఎఫ్ బి, పి పి టి ప్రజెంటేషన్ ద్వారా ప్రభుత్వ విద్యా లక్ష్యాలు, విద్యార్థుల సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న ఆధునిక విద్యా కార్యక్రమాల పై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష ్యంతో సర్పంచులు, గ్రామ ప్రజలు, స మాజాన్ని భాగస్వామ్యం చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఎక్సల్ ల్యాబ్స్, ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ ఈ పి, డిజిటల్ తరగతి గదులు, కోడింగ్ విద్య, పీఎం శ్రీ పాఠశాలలు, ఈసీసీఈ, పూర్వ ప్రాథ మిక విద్య, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై వివరించారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం, గుడ్లు, రాగి జావ అందించడం వల్ల విద్యార్థుల హాజరు పెరుగుతుందని తెలిపారు. అదే విధంగా 202728 విద్యా సంవత్సరంలో జూన్ 12 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ గురించి కూడా సర్పంచు లకు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 21 రకాల ఎడ్యుకేష నల్ కిట్ అందజేయబడుతుందని, అం దులో బూట్లు, బెల్టులు, బ్యాడ్జిలు, నోట్ బుక్స్, పెన్లు తదితర సామగ్రి కార్పొరేట్ పా ఠశాలలను తలపించే విధంగా అందజేయనున్నట్లు వారు వివరించారు. అదే విధంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు ఉచిత యూని ఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, షూ స్, బెల్టులు, టైలు, వెల్కమ్ కిట్లు అంది స్తున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపుకు సర్పంచులు సహకరించాల ని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులకు డిజిటల్ బోధన పద్ధతులు, పాఠ్య బోధన, తరగతి నిర్వహణ నైపుణ్యాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. గ్రామాల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించడం, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి సహకరించడం, విద్యార్థుల నమోదు పెంపులో భాగస్వామ్యం కావాలని సర్పంచులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, మహిళా సంఘాలు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధికి సమిష్టిగా కృషి జరుగుతోందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఎఫ్ ఆర్ ఎస్ విధానం, పీటీమ్ సమావేశాలు నిర్వహించడం, పేరెం ట్స్‌కు వాట్సాప్ ద్వారా సీసీఈ మూల్యాంకన నివేదికలు పంపించడం జరుగుతోందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ, తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని, మండల స్థాయిలో 92.2 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు మరింత పెంచేందు కు సర్పంచులు, ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లె క్స్ హెచ్.ఎం లు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఎంఐసి కోఆర్డినేటర్ బాలాజీ, సి ఆర్ పి లు మోహన్, సక్రాం, సూ రిబాబు, చందూలాల్, రమేష్, ఎంఆర్సి కార్యాలయం సిబ్బంది శ్రీను, చిప్పలపల్లి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



## పంట వ్యర్థాలను కాల్చవద్దని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

### హానికర వాయువులతో ఆరోగ్య సమస్యలు

### మంటలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం

### భూమి సారవంతం తగ్గుతుంది

### కామేపల్లి ఏవో బి.తారా దేవి

కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:

పంట వ్యర్థాలను కాల్చవద్దని భూమిలోనే కలియ దున్నుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి రైతును కోరారు.ఈ మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కామేపల్లి మం డల పరిధిలోని సాతానిగూడెం,అబ్బాస్ పురం తదితర గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులను చైత న్యపరిచారు.పంట అవశేషాలను కాల్చడం వలన మంటలు అదుపుతప్పి పక్క నున్న పంటలు, ఆస్తులు, విద్యుత్ లైన్ లకు అంటుకొని దెబ్బతినే ప్రమాదం ఉన్నదని తెలిపారు.పశువులకు ఆరోగ్య స మస్యలు వచ్చే అవకాశం కూడా ఉందన్నారు.కార్బన్ మోనాక్సైడ్ ,కార్బన్ డ యాక్సైడ్ ,నైట్రోజన్ డయాక్సైడ్ ,సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలయి గాలి కాలుష్యం పెరుగుతుం దని అన్నారు.ప్రజల్లో శ్వాసకోససమస్యలు పెరిగే ప్రమాదం ఉన్నదని తెలిపారు.విద్యుత్ లైన్లు దెబ్బతినే అవకాశం ఉన్నద ని,నేలలలోని సేంద్రియ కర్బనం, నత్రజ ని ,భాస్వరము,పోటాస్ వంటి కీలక పోషకాలు నశిస్తాయని అన్నారు.భూమి సారవంతం తగ్గుతుందని,రసాయన ఎరు వులపై అధికంగా ఆధారపడటంతో ఖర్చులు పెరిగిపోతాయని,పంట దిగుబ డులు తగ్గిపోతాయని ఆమె తెలిపారు.పంట అవశేషాలు నిర్వహణకు ప్రత్యామ్నామ మార్గాలను వివరించారు.రోటవేటర్ ద్వారా నేలలలో కలియ దున్నుకోవాలని,కంపోస్టు లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేసుకోవాలని కోరారు.పశు గ్రాసంగా వినియోగించుకోవాలని,మల్చింగ్ పద్ధతులను అలవాటు చేసుకోవాలని సూచిం చారు.ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు,జి.దీపక్ రె డ్డి, బి.భాస్కర్,బి.జగదీశ్వర్,జి.ఉష, రైతు లు చంద్ర సురేష్,చంద్ర శ్రీనివాస్ రావు, దుద్దుకూరు రాంబాబు,తమ్మిని రామ య్య,దాసరి వెంకటనర్స య్య,చంద్ర షాజి రావు, కన్నేటి రామయ్య,వాణి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:

అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం నిర్వహించారు.తెలంగాణ వడ్డెర కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి చైర్మన్ గా గుంజి రేణుక నారాయణ ను నియమించడాన్ని హర్షిస్తూ కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్య క్షులు రాయల రమణయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతి థిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తోటకూరి శివయ్య,మండల నాయకులు దేవుండ్ల రామకృష్ణ,మండల మాజీ వైస్ ఎంపీపీ రాయల భాస్కరరావు, వడ్డెర సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రాయల వీరన్న,ఉపాధ్యక్షులు చల్లా వీరన్న,యూత్ అధ్యక్షులు బండి ఎల్లయ్య,వార్డ్ మెంబర్లు రాయల కోటేశ్వరరావు,తదితరులు పాల్గొని సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.అదేవిధంగా పండితాపురం గ్రామంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.

## షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాటలు వాయిదా ఎంపీడీవో

కారేపల్లి మే 13 ప్రభాతవార్త

కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ లకు సంబంధించి పాటదారులు రాకపోవడంతో వేలం పాటలు వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు మండల పరిధిలోనివిశ్వనాధపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ గదుల వేలం పాటలను బుధవారం గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రాజు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి నాగ లక్షి ्र పర్యవేక్షణలో ఏర్పాటు చేయగా ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ హాజరయ్యారు. అయితే షాపుల కిరాయిలకు సంబంధించి పాటదారులు హాజరు కాలేదు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూగ్రామపంచాయతీ ఏజెన్సీ ప్రాంతం కాబట్టి జీవో నెంబర్ 449 ప్రకారం గ్రామపంచాయతీ వాసులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందన్నారు. పాఠశాలలు లేకపోవడంతో మరో నాలుగైదు రోజుల్లో తిరిగి వేలం పాటలు నిర్వహించబడుతుందని అన్నారు వేలంలో పాల్గొన్న వ్యక్తి గ్రామ పంచాయతీకి ముందస్తుగా డిపాజిట్ 12000/ రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు వేలం పాటలో పాల్గొని వ్యక్తి తప్పక ఎస్టి అయి వుండవలెను, సమయంలో వారు కుల దృవీకరణ పత్రం జత పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాదర్బార్ ధరఖాస్తులను తప్పకుండా పరిష్కరిస్తాం

### ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్ వెల్లడి

నేలకొండపల్లి, మే 13 ప్రభాతవార్త:

ప్రజాదర్బార్ లో వచ్చిన ప్రతి ధరఖాస్తును తప్పకుండా పరిష్కరిస్తామని ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం నందు గ్రామ పాలన అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ప్రజాదర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఏధరఖాస్తు ఏదశలో ఉంది, వాటి ప్రగతి తదితర విషయాల పై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం నందు ప్రజాదర్బార్ లో రైతులు అందించిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వాటిని సమగ్రంగా పరిశీలించి కనీసం వారం, లేదా నెల రోజులు, లేదా మూడు నెలలో సమస్యను బట్టి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ధరఖాస్తులను సమగ్ర వివరాలతో పరిష్కారం చూపే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మండలం లోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో కాంటాలు వేసిన బస్తాలను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్లలో దిగుమతి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆర్డీఓ శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేశారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ధిగుమతులకు అనుమతి ఇచ్చే విధంగా చూడాలని ఆయన కోరారు. సర్వే నెంబర్ లు తప్పులు ఉండటం వలన తాను ఇబ్బంది పడుతున్నానని కట్టుకాచారం సర్పంచ్ ధనవాత్ సైదులు ఆర్డీవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ లు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూధనరావు, జీపీవోలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు పూర్తి కావాలి

### సవరించిన నిబంధనలను సద్వినియోగం చేసుకోండి

### ఉపాధి హామీ కూలీల హాజరు శాతం పెంచాలి

### పంట వ్యర్థాలు కాలిస్తే చట్టపరమైన చర్యలుఎంపీడీవో

కారేపల్లి మే 13 ప్రభాత వార్త

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు స్లాబ్ పూర్తయిన ఇళ్లకు సవరించిన నిబంధనల అనుగుణంగా పనులు పూర్తయితే ఫైనల్ బిల్లు పేమెంట్ చేస్తామని మండలంలో ఉపాధి హామీలు కూలీల హాజరు శాతం పెంచాలని ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం విశ్వనాధపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 350 ఇళ్లకు పైగా ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పూర్తయినయన లబ్ధిదారులు తలుపులు ముందు భాగం సున్నం పూర్తి చేస్తే ఫైనల్ బిల్లు పొందవచ్చు అన్నారు. మంజూరైన లబ్ధిదారులు ఈ నెలాఖరులోపు నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు కావాలని సూచించారు.స్లాబ్ దశ పూర్తి చేసుకున్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిబంధనలు సడలిస్తూ ఫినిషింగ్ పనులు త్వరగా పూర్తి చేస్తే ఫైనల్ బిల్లులు వెంటనే విడుదల



చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ నెల 25వ తేదీ లోపు తుది దశ పనులు పూర్తి చేసిన ఇళ్లకు జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా సామూహిక గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీల హాజరు శాతం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం 5200 మందికి పైగా కూలీలు పనిచేస్తున్నారని వాటిని 7500కు పైగా కూలీలు పనిచేసేలా ఈజీఎస్ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు .అన్నారు.వరుసగా పెరుగుతున్న వాయుకాలుష్యం, నెలలో ఉండే సహజ పోషకాలు తగ్గిపోవడం నేపథ్యంలో రైతులు పంట వ్యర్థాలను కాల్చే పద్ధతిని పూర్తిగా మానుకోవాలని, అది పంట వ్యవస్థను బలహీనపరుస్తు ందన్నారు.రైతులు గడ్డి, దుబ్బులను తగులబెట్టడం ఆందోళన కలిగిస్తోంది అని ఆలా చేయడం వల్ల మట్టి సారాన్ని తగ్గి తీవ్ర నష్టం కలగడంతో పాటు, పర్యావరణ కాలుష్యానికి దారితీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఎంపీడీవో ను సన్మానించిన సర్పంచులు

కారేపల్లి మే 13 ప్రభాతవార్త

సింగరేణి మండల ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన మల్లెల రవీంద్ర ప్రసాద్ ను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్పంచులు సంఘం సన్మానించారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు సర్పంచు లు ఇన్చార్జి ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధిలో మాకు సహకరించి అన్ని విధాలుగా అభివృద్ధి జరిగేలా కృషి చేయాలని సర్పంచులు ఇన్చార్జి ఎంపీడీవోను కోరారు. అన్ని పంచాయతీలకు సమన్యాయం జరిగేలా చూస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# అవశేషాలు తగుల బెడితే భూసారానికి ముప్పు.

### రైతులు పంట అవశేషాలు తగలపెట్టొద్దు.

### గంగుల నాచారం గ్రామంలో రైతులకు అవగాహన.

### మండల వ్యవసాయ శాఖ అధికారి ఆవుకు నరసింహారావు.

ఏన్కూరు, మే 13, ప్రభాత వార్త :

పంట కోతలు అనంతరం పత్తి..వరి కొయ్యలను రైతులు తగులు బెట్టడం మానివేయాలని మండల వ్యవసాయ శా ఖ అధికారి ఆవుకు నరసింహారావు రైతులకు సూచించారు.మండల పరిధిలోని గంగుల నాచారం గ్రామంలో నర సింహారావు పర్యటించి పంట అవశేషాలను కాలుస్తున్న రైతులకు అవగాహన కల్పించారు.మంట పెడితే భూమిలో పంటల కు మేలు చేసే సూక్ష్మ జీవులు నశించి భూసారం దెబ్బతింటుందని ఆయన తెలిపారు.అలా కాకుండా పంట అవశే షాలను నేలలో కలియ దున్నాలని ఆయన సూచించారు.చేలల్లో పంట అవశేషాలు తగల బెట్టొద్దని రైతుల ను కోరారు.పంట కోతల తర్వాత అవశేషాలకు నిప్పు పెడితే భూసారానికి పెను నష్టం జరుగుతుందని..రసాయని క చర్య వల్ల కలిగే వేడితో భూమి నిస్సారంగా మారుతుందన్నారు.ఇది భవిష్యత్తులో దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన వివరించారు.గడ్డిని కాల్చడం వలన కార్బన్ డయాక్సైడ్ వెలువడి వాతావరణ ఉష్ణోగ్రత పెరు గుతుందని ఆయన తెలిపారు.అంతేకాక పంట అవశేషాలు రోటవేటర్ ద్వారా దున్ని భూమిలో కలిపేసి కుళ్లు బెట్టి నట్లయితే భూమికి సేంద్రియ పదార్థం ఏర్పడి పంటకి లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు.రైతులు అం దరూ లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనాలని..రాత్రిపూట గ్రామాలలోకి వచ్చి విత్తనాలు అమ్మే వారి దగ్గర నుంచి రైతులు విత్తనాలు కొని మోసపోవద్దని..అలాగే లైసెన్స్ పొందిన డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రసీదును మరియు విత్తన సంచిని పంట చివరి వరకు దాచుకొని ఒకవేళ ఏమైనా సమస్య వచ్చినట్లయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు.రైతులు అందరూ కూడా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకుని పిఎం కిసాన్ తదు పరి విడత డబ్బులను పొందాలని..అలాగే ఫార్మర్ రిజిస్ట్రీలో పేరు చేసుకు న్న రైతులకు భవిష్యత్తులో ఎరువులు కూడా ఇస్తారని..నమోదు లేని వారికి ఎరువులు ఇవ్వరు అని ఆయన తెలి పారు.అలాగే రైతులు ఆయిల్ ఫామ్ పంట లను వేసుకొని ప్రతినెల ఆదాయం పొందాలని అలాగే మొదటి నాలుగు సంవత్స రాలు వరకు అంతర పంటలు వేసుకొని ఆదాయం పొందాలని ప్రస్తుత ఆయిల్ ఫామ్ పంటకు 23 వేల రూ పాయల పైచిలుకు రేటు ఉందని అందు వల్ల అందరు ఆయిల్ ఫామ్ పంట వేసుకోవాలని ఆయన సూచించారు.రై తులు అంతా యూరియా యాప్ వాడు కోవాలంటే రైతు భరోసాలో ఫోన్ నెంబర్ అప్డేట్ చేసుకోవాలని..మండల వి స్తరణ అధికారులను..సంప్రదించి ఫోన్ నెంబర్ మారినట్లయితే మరల అప్డేట్ చేసుకోవాలని ఆయన సూచించారు. పత్తి విత్తనాలను లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు.అలాగే రైతు లు భూసార పరీక్షల కొరకు సాయిల్ శాంపిల్స్ తీసి సంబంధిత మండల విస్తరణ అధికారులకి అందజేయాలని ఆ యన కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో నరసింహారావు,మండల విస్తరణ అధికారి అశోక్,రైతులు,తదితరులు పాల్గొ న్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తక్షణమే పంపిణీ చేయాలి

**కొత్తగూడెం టౌన్, మే 13 ప్రభాతవార్త:**

పట్టణంలోని పాత కొత్తగూడెం వెన్నెల నగర్ కాలనీలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 300 పై చినుకు పూర్తి అయి ఉన్నాయని చిన్న చిన్న మైనర్ రిపేర్లతో పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే లబ్ధిదారులకు అప్పగించాలని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ డిమాండ్ చేశారు. బుధవారం లబ్ధిదారులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 20 ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్నాయని పూర్తికాని వాటికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని పూర్తి అయినది తక్షణమే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, మంత్రులు, ఎంపీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు. 20 ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ప్రస్తుత ప్రభుత్వం సైతం అసంపూర్తిగా ఉన్న



డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలని ప్రకటనలు చేస్తున్నప్పటికీ అవి ఆచరణలో కార్యరూపం దాల్చట్లేదని ఆయనే ఆవేదన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందా లేదా అనేది ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని. పూర్తి అయిన వాటినే తక్షణమే లబ్ధిదారులకు ఇవ్వాలని లేకపోతే దశల వారి ఆందోళన కార్యక్రమం అవసరమైతే లబ్ధిదారులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆక్రమణ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ నిరంతరం కృషి...

**- ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**

**కొత్తగూడెం క్రైమ్, మే 13 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ తెలియజేశారు. రుద్రంపూర్లో ఐఎన్టీయూసీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు అడ్వైజర్ కమిటీ చైర్మన్ బి.జనక్ ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సింగరేణి సంస్థ సీ ఎండి ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. గతంలో సంవత్సరానికి 100 మాస్టర్లు చేస్తే ఉద్యోగులకు ఆరోగ్యం బాగా లేకపోయినా ఏ ఇబ్బంది ఉన్నా ఉద్యోగ భరోసా ఉండేది కానీ ఏఐటీయూసీ గుర్తింపు సంఘం గా వచ్చిన తర్వాత సంవత్సరానికి 150 మాస్టర్లు చేయాలని నిబంధన పెట్టడంతో ఉద్యోగులకు చాలా ఇబ్బంది కలుగుచున్నది, ముఖ్యంగా కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఆందోళనలనలు, పలు సమస్యలు, కారుణ్య నియమకాలు, సొంతింటి పథకం, మారుపేరుల సమస్యలపై, సంస్థ అభివృద్ధి తో సంబంధించిన అంశాలను సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ విషయంపై రాష్ట్ర మంత్రులు సీఎం సలహాదారులు, సీఎన్ఎండి సానుకూలంగా స్పందించడం జరిగింది, అదేవిధంగా ఉద్యోగుల పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ సింగరేణి సంస్థ చెల్లించే విధంగా సొంతింటి కల నెరవేరేలా సమస్యలు పరిష్కారం అయ్యే



విధంగా, కొత్త గనులు ప్రారంభించకపోవడం వల్ల బొగ్గు ఉత్పత్తి తగ్గిపోతున్న నేపథ్యంలో వెంటనే కొత్త గనులను ప్రారంభించాలని డిమాండ్ చేయడం జరిగింది, సింగరేణి సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అలాగే రాష్ట్ర మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తామని తెలియజేశారు. అలాగే డిఎల్ఆర్ కార్మికుల కనీస పనికి కనీస వేతనం వచ్చే విధంగా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర మినిమం వేజ్ బోర్డ్ అడ్వైజరి కమిటీ చైర్మన్ బి.జనక్ ప్రసాద్ కు అభినందనలు తెలియజేసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, సెంట్రల్, బ్రాంచ్ కార్యదర్శులు సకినాల సమ్మయ్య, ఏం.కొమరయ్య, మేంగని అశోక్, భీముడు, ఫిట్ కార్యదర్శిలు చిలుక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎం.డి సత్తార్ పాష, ఈ. మోహన్ రెడ్డి, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, కే కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు వై.శంకర్, దుర్గాసింగ్, కలవల శ్రీనివాస్, బొజ్జ వెంకటస్వామి, కోలుగూరి వెంకటస్వామి, సీతారాం, నాయకులు ఆర్.చంద్రశేఖర్, రాజేందర్, కే రాజు, ఎండి రఫీ, ఈ.అశోక్, నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపుడిలో వంతెనను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 13:**



మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో ప్రజల అవసరాల మేరకు గ్రామానికి చెందిన పొన్నెకంటి మల్లయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సుమారు 7లక్షల వ్యయంతో నిర్మించిన వంతెన నిర్మాణానికి సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరు మీద గ్రామస్తుల కష్టాలు తీర్చేందుకు వంతెన నిర్మాణం చేపట్టాలనే ఆలోచన చేసి, ఆచరణలో పెట్టటం మంచి సంకల్పమని అన్నారు. ఈ సందర్భంగా పొన్నెకంటి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, పొన్నెకంటి కుటుంబ సభ్యులు రాంబాయమ్మ, సత్యవతి, నరేష్, ఝాన్సీ, వెంకటేశ్వరరావు, పద్మావతి, నరసింహారావు, సునీత, గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా అరుణ, ఉప సర్పంచ్ బాదావత్ నరేష్, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా, వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ యల్లంకి రవి, కొమ్మినేని కృష్ణమూర్తి, తూము కోటయ్య, దుద్దుకూరి సుమంత్, కంచర్ల హరీష్, పునాటి నర్సింహారావు, జవ్వాది వీరయ్య, గాదె నరేష్, మద్దెబోయిన మహేష్, పోగుల వెంకన్న, నాగేశ్వరరావు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక చట్టాల రద్దుకై అమరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నేత గౌని నాగేశ్వరరావు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 13:**

అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బేతాళపాడు గ్రామ పంచాయతీ రాచబండ్ల కోయగూడెంలో ఈసాల వెంకటేశ్వర్లు, ఏనుగు రాములమ్మ, కుంజ వెంకటేశ్వర్లు స్మారకోత్సవం సందర్భంగా మండల నాయకులు తెల్ల వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరణ చేశారు. మండల కార్యదర్శి వల్లోజి రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో అమరవీరులు అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఆరోపించారు. రైతుల సంక్షేమాన్ని పూర్తిగా ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకులను అణిచివేయడం కోసం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పత్రికా స్వేచ్ఛపై, ప్రజాస్వామిక వాదులపై నిర్బంధాలను, అక్రమ కేసులను బనాయిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతయ్య, వెంకటేశ్వర్లు, నరసింహారావు, లక్ష్మి మ్మ, సీతమ్మ, సంధ్య, సాయి పాల్గొన్నారు.







## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు...

**- పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం...**

**- డిసిసి అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న**

**కొత్తగూడెం టౌన్, మే 13 ప్రభాతవార్త:**

పేదవాడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని డిసిసి అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో చుంచుపల్లి మండలం పెనుగడప ఉమ్మడి గ్రామపంచాయతీలోని ములుగు గూడెంలో, పాల్వంచ మండలం ఉలవనూరు గ్రామాలలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ లబ్ధిదారుల గృహాలను తోట దేవి ప్రసన్న రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాలుగా ఇండ్లు లేక పూరి గుడిసెలులో నివాసం ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదల కలలను ప్రజా ప్రభుత్వం అధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సారధ్యంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో లక్షలాది మంది నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు కావడం జరుగుతుందని చెప్పారు. ఇంకా విడతల వారీగా రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాలు ప్రజా ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. నిర్మాణం పూర్తి చేసుకున్న గృహాలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని ఇందిరమ్మ గృహాల మంజూరితో పేదవారి సొంతింటి కల నెరవేరుతుందని ప్రజా ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు మంత్రి పొంగులేటి కి ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బరపటి వాసుదేవరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వై.శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం పెద్దబాబు, వాసం మంగయ్య దొర, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండం వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు చింతలపూడి రాజశేఖర్, అచ్చ నాగరాజు, ఆకిరెడ్డి వెంకన్న, ముగితే కరుణాకర్ ఉపసర్పంచ్ గోరే బాబు ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు వైస్ సర్పంచులు చుంచుపల్లి పాల్వంచ మండల కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన న్యాయమూర్తికి "బార్" ఘన స్వాగతం...

**- పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు**

**కొత్తగూడెం లీగల్, మే 13 ప్రభాతవార్త:**

కొత్తగూడెం కోర్టులో నూతనంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జికమ్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్గా బాధ్యతలు స్వీకరించిన నెరేళ్ల వెంకట హైమ పూజిత కు కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లైబ్రరీ హాల్లో ఘనంగా పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్. సారిత, సీనియర్ సివిల్ జడ్జికమ్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కిరణ్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జికమ్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ రవి కుమార్, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జిక జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వినయ్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జికమ్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సాయి శ్రీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షు లూ పర్వీన్, ప్రదాన కార్యదర్శి మహేశ్వరరావు గడిపెల్లి, కార్యవర్గ సభ్యులు గడదాసు నాగరాజు, దొడ్డప్రసాద్, బానోత్ దేవదాసు, సీనియర్, జూనియర్ అడ్వొకేట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైల్వే అధికారుల బెదిరింపులు నిలిపివేయాలి

**- దెందుకూరు రైతుల ఆవేదన**

**- తాసిల్దార్‌కు వినతిపత్రం**

**మధిర మే 13 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దెందుకూరు రెవెన్యూలో రైల్వే అధికారులు రైతుల పొలాలలో హద్దులను మారుస్తూ ప్రశ్నించిన రైతులపై కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని పలువురు రైతులు తాసిల్దార్ ఎదుట ఆవేదనతో వాపోయారు. బుధవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు రైతు సంఘం కార్యదర్శి మందడపు ఉపేందర్ రావు నేతృత్వంలో పలువురు రైతులు తాసిల్దార్ రాళ్లబండి రాంబాబుని కలిసి సమస్యపై వినతిపత్రం అందజేశారు. దెందుకూరు రెవిన్యూ పరిధిలో గల రైల్వే లైన్ల సమీపంలో ఉన్న భూములకు సంబంధించి రైల్వే ఇంజనీరింగ్ అధికారులు గతంలో ఉన్న పాత సరిహద్దులను తొలగించి కొత్తగా తమ పొలాల్లో హద్దులను వేస్తున్నారని దీనిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన క్రమంలో తమపై అనుచితంగా వ్యవహరిస్తూ కేంద్రపాలగాలతో కేసులు నమోదు చేయిస్తాం అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని తాసిల్దార్ కు సమస్య పట్ల నెలకొన్న పరిస్థితులను వివరించారు ఈ సమస్యపై తక్షణమే స్పందించి తమ పొలాలను రక్షి ంచడంతోపాటు తమ పట్ల రైల్వే యంత్రాంగం



చేస్తున్న బెదిరింపులను నిలువరింప చేయాలని వారు కోరారు. దీనిపై స్పందించిన తాసిల్దార్ రైల్వే శాఖకు సంబంధించి కొత్తగా ఎటువంటి భూగ్రంపులు జరగలేదని భూమి కేటాయింపు జరగలేదని రైతుల నుండి భూమి సమీకరణ అనేది రైతుల కు పరిహారం చెల్లించిన తర్వాతే జరుగుతుందని అప్పటివరకు రైతుల ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తాసిల్దార్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో చావా వెంకటేశ్వరరావు గుర్రం వెంకట్రావు ఓట్ల శంకర్రావు అద్దంకి భాస్కరరావు యడ్లపల్లి వెంకటేశ్వరరావు యడ్లపల్లి నరసింహారావు యడ్లపల్లి శ్రీనివాసరావు చెరుకూరి చంద్రావు ఐతం కృష్ణారావు ఐతం వెంకటేశ్వరరావు ఓట్ల రఘుబాబు మాదాల శరత్ చుంచు విజయ్ తదితరులు ఉన్నారు.

# సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు

**- ఎస్సై పొదిలి వెంకన్న**

**బోనకల్, ప్రభాతవార్త:** రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరిహద్దుల్లో పాలడుగు క్రాస్ రోడ్డు చెక్ పోస్టులో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు బోనకల్ ఎస్సై వెంకన్న తెలిపారు. ముఖ్యంగా అక్రమ పశు రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా తక్షణమే పోలీసులకు తెలియజేయాలి తప్ప, ఏ పరిస్థితుల్లోనూ నిందితులపై ప్రత్యక్ష



దాడులకు పాల్పడి చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని స్పష్టం చేశారు.

# నాలుగు దశాబ్దాల ప్రజా జీవితంలో మచ్చలేని నేత తుమ్మల

**- జిల్లా అభివృద్ధి ప్రదాతగా ప్రజల మదిలో**

**- రిక్రియేషన్ క్లబ్‌లో తుమ్మల అభినందన సభలో వక్తలు**

**మధిర మే 13 ప్రభాతవార్త :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో మచ్చలేని ప్రజాప్రతినిధిగా నిలిచిన వ్యక్తి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని వక్తలు కొనియాడారు. తుమ్మల నాగేశ్వరరావు 40 వసంతాల రాజకీయ జీవిత అభినందన సభను పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కల్యాణ మండపంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్ రావు, చెరుకూరు నాగార్జున, బోజడ్ల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిరాష్ట్ర తెలుగుదేశం పార్టీ బాధ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ తలుపుల వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక నాగరాణి, మిర్యాల రమణ గుప్తా కర్నాటి రామారావు ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు ఆత్మ డైరెక్టర్ మైలవరపు లక్షి ్మ, నకరికంటి రాజేశ్వరి, చెరుకూరు శ్రీలక్షి ్మ, మాదల రామారావు వనమా సూరి మేళం శ్రీనివాస్ యాదవ్ తో పాటు పలువురు ఈ ప్రాంతంలో తుమ్మల తో సహచరులుగా అనుచరులుగా ఆత్మీయులుగా ఆయన నాయకత్వం కింద పనిచేసిన పలువురు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తొలి ప్రభుత్వంలో యువ నాయకునిగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధికి బాటలు వేశారన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ఆయన కృషి చేశారన్నారు. ఉమ్మడి జిల్లాలో



రహదారుల విస్తరణతో పాటు పారిశ్రామికీకరణ పట్టణీకరణ భద్రాద్రి దేవాలయం అభివృద్ధి గోదావరి కరకట్టల నిర్మాణం, ఏజెన్సీ ప్రాంతాల లో మోలిక సదుపాయాలు కల్పనకు ఆయన చేసిన కృషి ఏనలేనిదని అన్నారు. నాలుగు దశాబ్దాల కాలంలో నలుగురు ముఖ్యమంత్రుల వద్ద మంత్రిగా చేసిన అనుభవం ఆయన నిర్వహించిన మంత్రి పదవుల బాధ్యతలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతాయి అన్నారు. పరిపక్వత కలిగిన రాజనీతి తో జిల్లా రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న తుమ్మల నాగేశ్వరరావు రాజకీయంగా ప్రజా జీవితంలోనూ, ప్రజా ప్రతినిధిగా ప్రభుత్వాల కాలంలోనూ మచ్చలేని నాయకులుగా రాష్ట్ర చరిత్రలో ఒక ప్రత్యేకతను నిలుపుకున్నారని అన్నారు. భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా బీడు భూములు గా ఉన్న జిల్లాను పాలేరు నియోజకవర్గం సస్యశ్యామలం చేయడం తో పాటు సీతారామ ప్రాజెక్టుతో జిల్లాలోని మారుమూల ప్రాంతాలు గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసేందుకు ఆయన నేతృత్వంలో జరిగిన కృషి తినలేనిది అన్నారు. రాష్ట్ర జిల్లాభవిష్యత్తు అభివృద్ధి పై అంచనాలు కలిగిన నాయకునిగా అటు గోదావరి జలాలను సరిహద్దు రహదారులను జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికీకరణకు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా చిన్న మధ్య తరహా ప్రాజెక్టుల నిర్మాణానికి ఆయన కృషి ఎనలేనిది అన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నతమైన విలువలతో సేవలందిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు ప్రస్థానం భావితరాలకు రాజకీయ నేతలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తుమ్మల నాగేశ్వరరావు అనుచరులు సమకాలీకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికే ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశాలు

**- ఫినిషింగ్ పనులు పూర్తి చేసి బిల్లులు పొందాలి**

**- హౌసింగ్ ఏఈ, ఎంపీడీవోలు**

**ముదిగొండ ప్రభాతవార్త, మే 13:**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వెంటనే గృహాల ఫినిషింగ్ పనులు పూర్తి చేసుకోవాలని ముదిగొండ హౌసింగ్ ఏఈ, ఎంపీడీవో భాస్కర్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్లాబు పూర్తి చేసిన ఇళ్లకు సంబంధించి ప్లాస్టింగ్, తలుపులు, కిటికీల అమరిక వంటి మిగిలిన పనులను ఈ నెల 20వ తేదీ



లోపు పూర్తి చేయాలని సూచించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. ఫినిషింగ్ పనులు పూర్తిచేసిన లబ్ధిదారులకు ఫైనల్ బిల్లులు కూడా వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అందువల్ల లబ్ధిదారులంతా ఆలస్యం చేయకుండా మిగిలిన పనులు పూర్తి చేసి, బిల్లులు పొందుతూ గృహప్రవేశాలకు సిద్ధంగా ఉంచాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.




# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**- అభివృద్ధి పనులను క్షేత్రస్థాయి పరిశీలన చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ**

**మధిర మే 13 ప్రభాతవార్త:**



మధిర పట్టణంలో ప్రతిష్టాత్మకంగా 128 కోట్ల రూపాయల అంచనా తోకే పడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆదేశించారు. బుధవారం ఆమె పట్టణంలో ఎంప్లాయిస్ కాలనీ, ముస్లిం కాలనీ శ్రీనగర్ కాలనీ జిలుగుమాడు మడుపల్లి, ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాలలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. పనులను నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, వార్డుల కౌన్సిలర్లు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆమె ఈ పరిశీలనలో పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో ప్రత్యక్షంగా నిర్వహిస్తున్న పనులను వాటి నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన ఆమె పనులు పూర్తిస్థాయి నాన్నతో ప్రమాణాలతో కొనసాగాలని పనులు జాప్యం చేయడం వలన ప్రజలకు కలిగే ఇబ్బందులను వివరిస్తూ కొద్ది రోజుల్లో వర్షాలు పడే అవకాశాలున్న నేపథ్యంలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె గుర్తిదారు సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. పనులు చేపట్టేందుకు నిర్దేశించిన ప్రాంతాలలో తవ్వకాలు చేపట్టి కూలీలు లేని కారణంగా వదిలివేయడం పై తీవ్ర ఆగ్రహానికి గురైన ఆమె ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పనులు ప్రణాళికబద్ధంగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ ఇంజనీరింగ్ యంత్రాంగం స్థానిక పాలకవర్గం నిత్యం పర్యవేక్షణ చేయడం ద్వారా పనుల ఆలస్యాన్ని నిర్వహించవచ్చునని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పారుపల్లి విజయ్ కుమార్ తన్నీరు రామకృష్ణ, పట్టణ కమిటీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

**కౌన్సిలర్లతో సమావేశం:**

క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు పై దృష్టి సారించాలని అన్నారు. వార్డుల వారీగా నెలకొన్న సమస్యలపై నివేదికలను తయారుచేసి తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కోట్లాది రూపాయలతో చేపడుతున్న పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం నల్లు భట్టి విక్రమార్క కు నివేదికను అందించనున్నట్లు ఆమె తెలిపారు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత తో పాటు పలువురు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మధిరలో పాలిసెట్ 2026

**- 496 మంది హాజరు**

**మధిర మే 13 ప్రభాతవార్త**

మధిరలో బుధవారం నిర్వహించిన పాలిసెట్2026 పరీక్షకు 3 కేంద్రాల్లో మొత్తం 539 మంది విద్యార్థులకు గాను 496 మంది హాజరయ్యారు. 43 మంది గైర్హాజరయ్యారు. హాజరు శాతం 92 గా నమోదైంది. పరీక్ష ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రశాంతంగా జరిగిందని ప్రిన్సిపాల్ కె. సాంబయ్య తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి...

**- తరుగు పేరుతో కోత పెట్టిన సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేయాలి**

**- ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం**

**చుంచుపల్లి, మే 12 ప్రభాతవార్త:**
ధాన్యం క్వింటాకు ఐదు కిలోల తరుగు తీయడం రైతులను నిలువు దోపిడీ చేయడమేనని, దీనిని వెంటనే నిలిపివేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని పెనగడప గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ప్రతినిధిబృందం సందర్శించి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి వస్తే, తరుగు పేరుతో అడ్డగోలుగా కోత విధిస్తూ అన్నదాతలను మోసం చేయడం అన్యాయమన్నారు. ఇప్పటివరకు కోత పెట్టిన ధాన్యం విలువను లెక్కకట్టి ఆ సొమ్మును తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. తరుగుపేరుతో రైతులకు జరుగుతున్న అన్యాయంపై



జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడా టార్పాలిన్లు, గిడ్డంగి సౌకర్యం, తాగునీరు, ఎండ తగలకుండా నీడ వంటి కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ధాన్యం సేకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతినిధి బృందంలో సంఘం నాయకులు సలిగంటి శ్రీనివాస్, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, నీడలా సుధాకర్, కట్ట నాగయ్య, ఉదయ్, నవీన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో బాలికలు రాణించాలి...

**- డిప్యూటీ మేయర్ సిరిపరపు లలిత కుమారి**

**పాల్వంచ, మే 13 ప్రభాతవార్త:**
జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు పాల్వంచ, శ్రీనివాస్ కాలనీలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్లో నిర్వహించిన ఈ పోటీలకు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి ముఖ్య అతిథిగా హాజరై ఒలింపిక్ జెండా ఊపి పరుగు పందెం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బాలురతో పాటు బాలికలు కూడా అధిక సంఖ్యలో అథ్లెటిక్స్ లో పాల్గొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు వందమంది క్రీడాకారులు పాల్గొనడం ఆనందదాయకమని, ఎండను సైతం లెక్కచేయకుండా క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు వరుసగా రాష్ట్ర ఛాంపియన్లుగా నిలుస్తుండటం గర్వకారణమని, అదే స్ఫూర్తితో రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని కోరారు. పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు అంతర్జాతీయ క్రీడాకారిణి, ఏడో డివిజన్ కార్పొరేటర్ సింధు తపస్విని, ఐదో డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత బహుమతులు అందజేశారు. సింధు



తపస్విని మాట్లాడుతూ... ఉత్తమ శిక్షణ, కఠోర శ్రమ, ఏకాగ్రతతో సబ్ జూనియర్ స్థాయి నుంచే అథ్లెటిక్స్ లో శిక్షణ పొందితే అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నూకల సరిత మాట్లాడుతూ సబ్ జూనియర్ స్థాయి నుంచే అథ్లెట్లు రాణించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని సూచించారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను వచ్చే నెల 7వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ కోచ్‌లు డి. మల్లికార్జున్, ఎర్రయ్య నిర్వహించారు.

# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

**- బండి బెదిరింపు వ్యాఖ్యలు సరికావు**

**- ప్లకార్డులతో నిరసన తెలిపిన జేబీపీ శ్రేణులు**

**కొత్తగూడెం టౌన్, మే 13 ప్రభాతవార్త:**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపి)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన బండి సంజయ్ తనయుడిపై ఫోక్సో కేసు నమోదై ఐదు రోజులు గడుస్తున్నా నిందితున్ని అరెస్టు చేయకపోవడం లోని ఆంతర్యం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు!!??. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలు కలిసి ఈకేసును నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బాధ్యతగల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ తన కొడుకుని పోలీసులకు చిక్కకుండా దాచిపెట్టి తెలంగాణ సమాజానికి ఏం సందేశం ఇద్దామనుకుంటున్నారని నిలదీశారు. నిజంగా బండి సంజయ్ కు ఈ కేసులో ప్రమేయం లేకపోతే రోజు పలికే భద్రాచల శ్రీ రామచంద్రుని మీద ప్రమాణం చేసి భాధితురాలితో కానీ, భాధితురాలి



కుటుంభ సభ్యులతో కానీ మాట్లాడలేదని ప్రమాణం చేస్తారా అని సవాల్ విసిరారు. నిన్న బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు కేసును నిర్వీర్యం చేసేలా అధికారులను, రాజకీయ పార్టీలను బెదిరించే ధోరణితో ఉన్నాయని తక్షణమే హైకోర్టు జోక్యం చేసుకొని బండి సంజయ్ పై సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తూతూమంత్రంగా సిట్ వేసి చేతులు దులుపుకోవడం సరైంది కాదని దెప్పిపొడిచాడు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని రేవంత్ రెడ్డి సర్కార్ ఈ విషయంలో ఎంత బద్నాం కావాలో అంత అయిందని, ఇప్పటికైనా సోయి తెచ్చుకుని బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, వినయ్, సోనూ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్వహణ పనులతో రెండు గంటల విద్యుత్ అంతరాయం

**పాల్వంచ టౌన్ ,మే 13,ప్రభాతవార్త:**
పాల్వంచ పట్టణంలోని 33/11 కేవీ ఎస్.ఆర్.పట్నం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నెలవారీ నిర్వహణ (ఓవర్‌హాలింగ్) పనులు చేపట్టనున్న నేపథ్యంలో రేపు అనగా మే 14న ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పాత పాల్వంచ, గాంధీనగర్, సీతారాంపట్నం, నవభారత్, ఎర్రగుంట, శేఖరం బంజారా, మంచికంటనగర్, అయ్యప్పనగర్, పాలకోయతండ, జగ్గుతండ తదితర ప్రాంతాల్లో రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని పాల్వంచ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విజ్ఞప్తి చేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి...

**- బిఆర్ఎస్ నాయకుల నిరసన**

**కొత్తగూడెం టౌన్, మే 13 ప్రభాతవార్త:**



కేంద్రమంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను మైనర్ బాలికపై చేసిన అత్యాచారం పై నమోదైన ఫోక్సో కేసులో వెంటనే అరెస్టు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ఎస్అధ్యక్షులు రేగా క్యాంతారావు పిలుపుమేరకు కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం బుధవారం నిరసన కర్మక్రమాన్ని నిర్వహించారు. భగీరథిపై చట్టపరమైన కఠిన శిక్ష విధించాలని లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని ఈ ఫోక్సో కేసు విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొమ్ము కాయడం సరికాదని ఇప్పటికైనా వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, గట్టు మల్ల సర్పంచ్ బట్టు కనకరాజు, మాజీ సర్పంచులు కోరమ్ చంద్రశేఖర్, తాడూరి రజాక్, ప్రశాంత్ నగర్ ఉపసర్పంచ్ ఎర్రబడి శ్రీను, మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, బిఆర్ఎస్ నాయకులు గడ్డిగుట్ట వెంకటేష్, ఉప సర్పంచ్ బట్టు రవి, కల్లు గడ్డ సురేష్, మాజీ ఉపసర్పంచ్ వినోద్, హుస్సేన్, చిన్న నాయక్, బోడ బాలు, రేగల రమేష్ ,మల్లేష్, పాపిడి పోయిన సంతోష్, సంపత్, బోసు శివ, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తక్షణమే పంపిణీ చేయాలి

**కొత్తగూడెం టౌన్, మే 13 ప్రభాతవార్త:**



పట్టణంలోని పాత కొత్తగూడెం వెన్నెల నగర్ కాలనీలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 300 పై చినుకు పూర్తి అయి ఉన్నాయని చిన్న చిన్న మైనర్ రిపేర్లతో పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే లబ్ధిదారులకు అప్పగించాలని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ డిమాండ్ చేశారు. బుధవారం లబ్ధిదారులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 20 ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్నాయని పూర్తికాని వాటికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని పూర్తి అయినది తక్షణమే పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, మంత్రులు, ఎంపీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు. 20 ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ప్రస్తుత ప్రభుత్వం సైతం అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలని ప్రకటనలు చేస్తున్నప్పటికీ అవి ఆచరణలో కార్యరూపం దాల్చట్లేదని ఆయనే ఆవేదన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందా లేదా అనేది ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని. పూర్తి అయిన వాటినే తక్షణమే లబ్ధిదారులకు ఇవ్వాలని లేకపోతే దశల వారి ఆందోళన కార్యక్రమం అవసరమైతే లబ్ధిదారులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆక్రమణ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## సి.బి.ఎస్.ఈ 12వ తరగతి పరీక్షా ఫలితాల్లో "హార్వెస్ట్" విద్యార్థుల విజయభేరి

**- విద్యార్థులను అభినందించిన హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్**



**ఖమ్మం విద్యా విభాగం మే 13, (ప్రభాతవార్త):**
202526 విద్యా సంవత్సరానికిగాను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సి.బి.ఎస్.ఇ) బుధవారం ప్రకటించిన పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడమే కాకుండా అత్యధిక మార్కులు సాధించి అగ్రశ్రేణిలో ఫలితాలు సాధించడం పట్లహార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.12వ తరగతి పరీక్షా ఫలితాలు బుధవారం ప్రకటించగా తమ పాఠశాలలో 12 వ తరగతి చదువుతున్న సి.హెచ్. కృష్ణమాధుర్ 484/500 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఎన్. యశస్విని 483/500, వై. ఆశ్రిత సత్యం 472/500 మార్కులు, ఎం.సాయిచరణ్ 470/500 మార్కులు, ఎస్. మధు సంశిత 470/500 మార్కులు, కె. లోకేష్ 468/500 మార్కులు, బి.పార్థవి 467/500 మార్కులు, ఇషాన్ కందేల్వాల్ 467/500 మార్కులు, పి.అన్విదారెడ్డి 460/500 మార్కులు, బి.లక్షిత 460/500 మార్కులు, సాధించి విజయదుందుభి మ్రోగించారన్నారు. 470 మార్కులకు పైగా సాధించిన వారు 5 మంది, 460కి మార్కులకు పైగా 10 మంది, 450 కి పైగా 14 మంది సాధించారన్నారు. ఇంగ్లీషులో 31 మంది ఎ1లు సాధించగా, గణితంలో 22 మంది దిఎ1, భౌతిక శాస్త్రంలో 34 మంది ఎ1లు, రసాయన శాస్త్రంలో 23 మంది, ఎ1లు, బయాలజీలో 10 మంది ఎ1లు, పొలిటికల్ సైన్స్లో 9 మంది ఎ1లు, ఎకనామిక్స్లో 4గురు ఎ1లు, బిజినెస్ స్టడీస్లో 11 మంది ఎ1లు, కంప్యూటర్ సైన్స్లో 3 ఎ1లు, అగ్రికల్చర్ 21 మంది ఎ1లు, అకౌంటెన్సీలో 7మంది ఎ1లు, సబ్జెక్ట్ వారీగా ఎ1లు సాధించారన్నారు.సబ్జెక్టులవారీగా 100 మార్కులకు గాను గణితంలో 99, ఫిజిక్స్ 99, కెమిస్ట్రీలో 99, జాగ్రఫీలో 100, పొలిటికల్ సైన్స్ 99, హిస్టరీ 97, అగ్రికల్చర్ 100, కంప్యూటర్ సైన్స్ 94, ఎకౌంటెన్సీ 99, బిజినెస్ స్టడీస్ 95, మార్కులు విద్యార్థులు సాధించారన్నారు. కృష్ణమాధుర్ మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలో నూటికి 99 మార్కులు, ఈషాన్ ఖండేల్వాల్ అకౌంటెన్సీలో 100కు 99, జాగ్రఫీలో నూరె యశస్విని 99 మార్కులు, సాయి నిపుణ్ ఇంగ్లీష్ లో 98 మార్కులు, ఎన్. జాహ్నవి అగ్రికల్చర్ 100 మార్కులు సాధించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## నీట్ యూజీ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**- ఎస్ఎఫ్ఐ టౌన్ సెక్రటరీ కొప్పుల రవీందర్**

**భద్రాచలం, టౌన్ (ప్రభాతవార్త):**
కేంద్ర ప్రభుత్వం వైఫల్యంతోనే నీట్ పరీక్ష రద్దయి 22 లక్షల మంది విద్యార్థుల ఆశలు నిరాశలయ్యాయని ఎస్ఎఫ్ఐ టౌన్ సెక్రెటరీ కొప్పుల రవీంద్ర అన్నారు. దేశంలో పరీక్షల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులను హరించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి పరీక్షలు నిర్వహణ ఇవ్వడంతో పారదర్శకత లోపించి వరుసగా పేపర్ లీక్ అవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో 2024 లో జరిగిన నీట్ నెట్ పరీక్షల పేపర్ లీకులకు కారణంగా పరీక్షలు రద్దు అయి వాటిని మళ్లీ వరుసగా పేపర్ లీకులు జరగడంతో విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. నేటి పరీక్షలకు అత్యధిక పేద మధ్యతరగతి విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆశతో హాజరై తమ భవిష్యత్తుపై కలలుగంటున్న సమయంలో పేపర్ లీక్ పేరుతో రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. దీనికి కారకులైన వారిని కఠినంగా శిక్షి ంచాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్న బిజెపికి విద్యార్థులు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ ఘటన లక్షలాదిమంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు కారణమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కేంద్రం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొప్పుల రవీందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, నాగేష్ ,బన్నీ సాయి, తరుణ్ ,విగ్నేష్ ,రవి ,వెంకటేశ్వర్లు, సతీష్ ,రమేష్ ,కుమార్, వేణు, నందు, తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగువలన రైతులు నష్టాల నుండి లాభాల బాటలో

**- రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాష వెల్లడి**



**ప్రభాతవార్త వ్యవసాయం ఖమ్మం మే 13:**
రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగువలన రైతులు నష్టాల నుండి లాభాల బాటలో పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా తెలియజేశారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు ఖమ్మం అర్బన్ మండలం లోని బాలాపేట గ్రామంలోని మానుకొండ రాధా కిషోర్, మరియు కుర్ర సతీష్ ల పామాయిల్ తోటను సందర్శించారు ఈ సందర్భంగా ప్రస్తుతం రైతుల పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ పర్యటనలో డైరెక్టర్ వెంట జాయింట్ డైరెక్టర్ సరోజినీ దేవి, ఖమ్మం ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి మధుసూదన్, పట్టు పరిశ్రమ డిడి ముత్యాలు, ఉద్యాన అధికారులు అనిత శ్రీ, ఏ విష్ణు, కామేశ్వరరావు, దేవరాజు , సిబ్బంది కృష్ణవేణి, శ్రీనివాసరావు, ఖలీల్ పాషా, హసీనా బేగం, జహీర్ పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణకు ప్రతిపాదనలు సమర్పించాలి

**- రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్**



**భద్రాచలం, (ప్రభాతవార్త):**
నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులకు వృత్తి నైపుణ్యాలలో శిక్షణలు అందించి జీవనోపాధి పెంపొందించుకోవడానికి గ్రామ పంచాయతీలు, తండాల వారీగా యువతను గుర్తించడానికి సంబంధించిన ప్రతిపాదనలు సోమవారం నాటికి సమర్పించాలని రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ ఐటీడీఏ పీవోలను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఐటీడీఏల వారీగా గిరిజన యువతీ యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ అందించడానికి చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ ఐటిడిఏ వైటిసి ద్వారా నిరుద్యోగులైన గిరిజన యువతీ యువకులకు వివిధ రకాల వృత్తి నైపుణ్యాల శిక్షణలు, ఉచిత వసతి సౌకర్యాలు కల్పించి అందించడానికి అనువుగా ఉండే భవనాలను గుర్తించాలన్నారు. ప్రతి ఐటీడీఏకు 2300 యువతీ యువకులకు అప్పరేల్ మేడ్ అండ్ హోం ఫర్నిచర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ 400, బ్యూటీ మరియు వెల్నెస్ 250, అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ 750, అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 250, టూరిజం మరియు హాస్పిటలిటీ 400, నిమ్స్ ఎమ్మెస్ ఎం ఇ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ 250 మంది గిరిజన యువతీ యువకులకు తప్పనిసరిగా నైపుణ్యాల శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఏజెన్సీ మండలాలలోని గిరిజన గ్రామాలలో ఉన్న గిరిజన యువతీ యువకులను సంబంధిత మండల అధికారులు అలాగే లోకల్ రిప్రజెంటేటివ్ పర్సన్లను ఎంపిక చేసుకొని నిరుద్యోగులైన యువతను గుర్తించి తప్పనిసరిగా శిక్షణలు అందించే విధంగా దానికి సంబంధించిన ప్రతిపాదనలతో పాటు వైటీసీలలో మైనర్ రిపేర్లకు సంబంధించిన వివరాలు కూడా సిద్ధం చేయాలని అన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని ఐటీడీఏ పరిధిలోని వైటీసీలలో తప్పనిసరిగా యువతీ యువకులకు స్థానిక ప్రజాప్రతినిధులచే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వైటీసీలు అందుబాటులో లేని చోట ప్రవేట్ భవనాలను గుర్తించి శిక్షణలు అందించేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వై టి సి ఇంచార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లభి మత్స్యకార సొసైటీ ఎన్నికల్లో బిచ్చాల శ్రీనివాసరావు ప్యానెల్ ఘన విజయం

**- చైర్మన్, వైస్ చైర్మన్, సెక్రెటరీ పదవులు కైవసం**

**ముదిగొండ (ప్రభాతవార్త):** ముదిగొండ మండలంలోని వల్లభి గ్రామంలో జరిగిన మత్స్యకార సొసైటీ ఎన్నికల్లో బిచ్చాల శ్రీనివాసరావు ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఈ ప్యానెల్కు చెందిన అభ్యర్థులు చైర్మన్, వైస్ చైర్మన్, సెక్రెటరీ పదవులతో పాటు డైరెక్టర్ల స్థానాల్లోనూ ఆధిక్యం సాధించారు.ఈ ఎన్నికల్లో బిచ్చాల శ్రీనివాసరావు చైర్మన్గా, వట్టికుటి జానకిరాములు వైస్ చైర్మన్గా, అప్పారావు సెక్రెటరీగా ఎన్నికల అధికారుల సమక్షంలో డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా బిచ్చాల శ్రీనివాసరావు ప్యానెల్కు చెందిన ఏడుగురు డైరెక్టర్లు విజయం సాధించారు.నూతనంగా ఎన్నికైన పదాధికారులను గ్రామస్తులు, మత్స్యకార సొసైటీ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు. మత్స్యశాఖ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.



## భద్రాద్రి రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం



**భద్రాచలం, కల్చరల్ (ప్రభాతవార్త):**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బుధవారం ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

# మన్యంలో లిఖించబడుతున్న మరో చరిత్ర

**- గ్రామాల సమగ్రాభివృద్దే లక్ష్యం గా..**

**- ప్రజలకు చేరువలో పరిపాలన**

**- తీరిన వలస ఆదివాసీల కష్టాలు**

**- మామిళ్ళవాయి బిటి రోడ్డు సాధించటమే లక్ష్యం**

**- ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేపిస్తా..**

**- వెంకటాపురం సర్పంచ్ మడకం మూలమ్మ**



**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 11:**

మండల కేంద్రానికి మారుమూల ప్రాంతంలో ఉన్న వెంకటాపురం ఏజెన్సీ గ్రామపంచాయతీ మరోచరిత్ర లిఖించే దిశగా అడుగులు వేస్తుంది. సర్పంచ్ మడకం మూలమ్మ నేతృత్వంలో ప్రణాళికా బద్ధంగా జరుగుతున్న పనులతో, గ్రామపంచాయతీలోని నాలుగు గ్రామాలను సమాన దృష్టితో, గ్రామాలలో ప్రజలకు చేరువలో పరిపాలన ను అందిస్తూ తనదైన శైలిలో గ్రామపంచాయతీని అభివృద్ధి దిశగా పయనింపచేస్తున్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి ప్రజా మద్దతు సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టి ఒక స్పష్టమైన ప్రణాళికతో నిర్దిష్టమైన లక్ష్యాన్ని గమ్యాన్ని ఏర్పాటు చేసుకొని స్థానిక శాసనసభ్యులు వెంకటేశ్వర్లు అండదండలతో గ్రామపంచాయతీలో ప్రధానంగా పేరుకుని పోయిన పలు సమస్యలను పరిష్కరిస్తూ పంచాయతీ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అక్షరాస్యత, ఆరోగ్యం,విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఆమె తీసుకుంటున్న పలు నిర్ణయాలు,ముఖ్యంగా వేసవికాలంలో గ్రామపంచాయతీ ప్రజలు ఎదుర్కొనే త్రాగు నీటి ఎద్దడి ని పరిష్కరించి సుదూర ప్రాంతాలలో ఉన్న ప్రజలకు కూడా త్రాగునీరు అందించే విధంగా వారు తీసుకునే ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలు ప్రశంసలు పొందుతున్నాయి.

**- తీరిన వలస ఆదివాసీల కష్టాలు**



గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి వలస ఆదివాసి గ్రామం పాలవాగు గ్రామానికి గ్రామం ఏర్పడ్డ దగ్గర నుండి సరైన రహదారి సౌకర్యం లేక ఆ గ్రామంలోని ప్రజలు విద్యను అభ్యసించే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో విద్య కోసం వైద్య కోసం మెరుగైన వసతుల కోసం బయటకు రావాలంటే కాలి బాటే వారికి శరణ్యం అయ్యేది. నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత సర్పంచ్ మడకం మూలమ్మ తక్షణమే ఆ గ్రామానికి రహదారి సౌకర్యాన్ని కల్పించి వారి కష్టాలను తొలగించారు. అలాగే ఆ గ్రామంలోని ప్రజలకు మెరుగైన తాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేశారు.

**- వేసవిలో నీటి ఎద్దడి నివారణ**

గ్రామపంచాయతీలోని వెంకటాపురం కాలనీ, పాలవాగు, మామిళ్ళ వాయి, గుట్ట బోరు, వెంకటాపురం గ్రామాలలోని ప్రజలకు సరైన త్రాగునీరు అందకపోవటంతో యుద్ధ ప్రాతిపదికన నూతనంగా పైప్ లైన్లు వేసి, అన్ని గ్రామాలలో ఉన్న చేతి పంపులను మరమ్మత్తులు చేపించి ఎక్కడ కూడా ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా నివారించి ప్రజల ప్రశంసలు పొందారు. మరి ముఖ్యంగా గ్రామ పంచాయతీ కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుట్టబోరులో ఉన్నటువంటి వలస ఆదివాసీలకు త్రాగునీటి సౌకర్యం కల్పించడం గొప్ప విశేషం.

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అండదండలు**

గ్రామపంచాయతీలో ఉన్నటువంటి పలు సమస్యలను ఎప్పటికప్పుడు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు చేరవేస్తూ వారి ప్రత్యేక చొరవతో గ్రామపంచాయతీలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రామంలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, గ్రామంలో సిసి రోడ్లు,గ్రావెల్ రోడ్లు, గ్రామ ప్రజలకు వ్యవసాయ మోటార్ల విద్యుత్ కలెక్షన్లు, వ్యవసాయ ఆధారిత బోర్లను మంజూరు చేపిస్తూ,ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే రేషన్ కార్డులు, పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రిందట వెంకటాపురం గ్రామపంచాయతీ లోని రెవెన్యూ గ్రామం మామిళ్ళ వాయి కి బీటీ రోడ్డు మంజూరైనా ఈ రహదారికి అటవీ శాఖ అనుమతులు లభించక పలు కారణాలతో బీటీ రోడ్డు నిర్మాణం ఆగిపోయింది. ప్రస్తుతం తన ముందు ఉన్న లక్ష్యం మామిళ్ళవాయి గ్రామానికి బీటీ రోడ్డు సాధించడమేనని, తప్పకుండా అతి త్వరలో ఈ సమస్యను పరిష్కరించి గ్రామ ప్రజల కష్టాలు నెరవేరుస్తానని, ఇంకా రానున్న రోజుల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అండదండలతో గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని, మన్యంలో మరో చరిత్రను లిఖిస్తానని వెంకటాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ మడకం మూలమ్మ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.



## మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం

**- 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పూర్తైన సందర్భంగా వేడుకలు**

**- పార్టీలకు అతీతంగా తుమ్మల అభిమానుల సంబరాలు**

**- ప్రజాసేవలో తుమ్మలది చెరగని ముద్ర ఆయన సేవలను కొనియాడిన అభిమానులు**





**అశ్వాపురం, ప్రభాతవార్త,మే 13:**

తుమ్మల నాగేశ్వరరావు 50 ఏళ్ల రాజకీయ సుదీర్ఘ ప్రస్థానం, మంత్రిగా 40 ఏళ్ల ప్రజాసేవ పూర్తి చేసుకున్న సందర్భంగా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో పార్టీలకు అతీతంగా తుమ్మల అభిమానులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో తుమ్మల అభిమాని భవాని శంకర్ మాట్లాడుతూ తుమ్మల అంటే ప్రజాసేవకు ప్రతిరూపమని,రాజకీయాల్లో వెనుతిరిగి చూడని నాయకుడని,అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేసిన అరుదైన ప్రజానాయకుడు అని కొనియాడారు.గ్రామీణ అభివృద్ధి,సాగునీటి ప్రాజెక్టులు,రహదారుల నిర్మాణం, రైతు సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంలో తుమ్మల నాగేశ్వరరావు చూపిన చొరవ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుందని పేర్కొన్నారు.రాజకీయాల్లో ఐదు దశాబ్దాల పాటు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం సాధారణ విషయం కాదని, ప్రజల మధ్యే ఉండి వారి సమస్యల కోసం పోరాడిన నాయకుడిగా తుమ్మల పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.మంత్రిగా నాలుగు దశాబ్దాల సేవలందిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం మంత్రి పదవిని నిర్వహించిన నాయకుడిగా తుమ్మల నాగేశ్వరరావు అరుదైన రికార్డు సృష్టించారని అన్నారు. అభివృద్ధి అనే మైలురాయికి పునాది వేసిన నాయకుడు తుమ్మల అని, ఆయన హయాంలో అనేక గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, వివిధ పార్టీల నాయకులు, తుమ్మల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.చివరగా తుమ్మల నాగేశ్వరరావు మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో నిండి ప్రజల ఆశీస్సులతో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిమానులు ఆకాంక్షించారు.




## అందరం ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

**- మణుగూరు ఎంఈవో జి. స్వర్ణ జ్యోతి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 13:**



అందరం కలిసి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని మణుగూరు ఎంఈవో జి. స్వర్ణ జ్యోతి అన్నారు. ఆమె బుధవారం మణుగూరు మండలంలోని గుట్టమాల్లారం రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక లో భాగంగా పాఠశాల విద్యాశాఖ వారోత్సవాల సందర్భంగా పినపాక నియోజకవర్గ పరిధి సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో వివిధ రకాల యాజమాన్యాల పాఠశాలల గురించి, ఆ పాఠశాలలో చదువుతున్న మొత్తం విద్యార్థుల సంఖ్య గురించి తెలియజేస్తూ వచ్చే విద్యా సంవత్సరంలో సర్పంచుల పర్యవేక్షణలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ వారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరూ కలసి ప్రభుత్వ బడులను బలోపేతం చేయవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఇందుకు సర్పంచులందరూ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో ఏడు మండలాల విద్యాశాఖ అధికారులతో పాటు మండల తాసిల్దారులు,మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారులు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, రిసోర్స్ పర్సన్ లు రామిరెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన వైద్య అధికారులు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 13:**

మణుగూరు మండలంలో బుధవారం పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ బెంగళూరు వారి ఆదేశం ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏపీ డెమియాలజిస్ట్ యమన్యుల్, జిల్లా సహాయ మలేరియా అధికారి కుమారస్వామి పర్యతించారు. ఈ పర్యటన లో భాగంగా జానంపేట, మణుగూరు పీ హెచ్ సీ లను సందర్శించి పరిశీలించారు. అనంతరం డెంగ్యూ కేసులు నమోదు, పరీక్ష విధానం, చికిత్స సంబంధించిన వివరాలు గత సంవత్సరం 2025 సేకరించి అదేవిధంగా లేబరేటరీలో డెంగ్యూ కేసుల శాంపిల్స్ సేకరణ సంబంధించిన ముఖ్య సమాచారం తీసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులలో ముఖ్యంగా డెంగ్యూ కేసులు అరికట్టడంలో ఏ విధమైన ప్రణాళిక , ఆచరణ చేయాలో పటిష్ట చర్యలు కొరకు పర్యటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ సునీల్, సబ్ యూనిట్ ఆఫీసర్ వీరాస్వామి ,ల్యాబ్ ఇన్చార్జ్ సత్యనారాయణ, సత్యమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ రాక

**కొనుగోలు ప్రక్రియపై క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్న మంత్రులువివరాలు**

**వెల్లడించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**

**కూసుమంచి, మే 13 (ప్రభాతవార్త) :**

పాలేరు నియోజకవర్గ పరిధిలోని పాలేరు గ్రామంలో ఇటీవల ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం సందర్శించనున్నారు.

# రాజ్యసభ సభ్యుడు నరేందర్ రెడ్డికి సన్మానం

**- రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి**

**- కాంగ్రెస్ సీనియర్ నేత ఎస్.కె. జానీ**



**ఇల్లందు, మే 13,ప్రభాతవార్త:**
ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ సలహాదారువేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా గౌరవించాయి. బుధవారంమహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడుఎస్.కె. జానీ ఆయనను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.కె. జానీ మాట్లాడుతూ.. వేం నరేందర్ రెడ్డి తన అపారమైన రాజకీయ అనుభవంతో రాజ్యసభలో రాష్ట్ర సమస్యలపై గళం విప్పాలని, తెలంగాణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన నరేందర్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టడం పట్ల కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శి మారగాని శ్రీనివాస్ గౌడ్, మండల కిసాన్ ఖేత్ అధ్యక్షుడు బర్ల ప్రవీణ్, యువజన నాయకుడు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా చేస్తే కఠినమైన చర్యలు తప్పవు

**- ఐదుగురిపై బైండోవర్ కేసు**

**- టేకులపల్లి ఎస్సై రాజేందర్**




**టేకులపల్లి మే 13 ప్రభాతవార్త:**
పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు టేకులపల్లి ఎస్సై రాజేందర్ టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఆలకుంట రాజేందర్ ఆధ్వర్యంలో ఐదుగురిపై బైండోవర్ కేసు . బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణా చేయవద్దని, ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు. ఎవరైనా పశువుల అక్రమ వధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పశువుల అక్రమ రవాణా చేస్తే ఊర్లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు పోలీసులకు 100 నెంబర్కు డయల్ చేసి సమాచారం ఇవ్వగలరు అని వారు తెలిపారు. చిన్న సంఘటన జరిగినా పోలీసులకు, డయ ల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై రాజేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి




**ఇల్లందు, మే 13, ప్రభాతవార్త :**
విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇల్లందు, టేకులపల్లి మండలాల విద్యా వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటాలని కోరారు. విద్యార్థుల విజయాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాలల కృషికి నిదర్శనమని కొనియాడారు. అనంతరం పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, టేకులపల్లి యంఈఓ లు ఉమా శంకర్, జగన్, రెండు మండలాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు మహమ్మద్ జాఫర్, షేక్ సైదు మియా, చిల్లా విజయ భారతి, మెరుగు కార్తిక్ యాదవ్, కోర్లపాటి శివకిరణ్, సోనీ భాయ్ కోరి, రాధ కమల్ కోరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సుఖ ప్రసవాలే లక్ష్యం.. గర్భిణీలకు యోగా శిక్షణ

- శస్త్రచికిత్సలను తగ్గించి పేదలపై ఆర్థిక భారం తగ్గించాలి
- జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్
- రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ
- విధులకు గైర్హాజరైన సిబ్బందికి సంజాయిషీ నోటీసులు






**ఇల్లందు, మే 13, ప్రభాత వార్త:**
జిల్లాలో సహజ సిద్ధమైన ప్రసవాల సంఖ్యను పెంచి, పేద ప్రజలపై పడుతున్న ధన భారాన్ని తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పేర్కొన్నారు. బుధవారం ఇల్లందు మండలంలోని రొంపేడు ప్రభుత్వ వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలు, ఔషధాల నిల్వలు, గర్భిణీ స్త్రీల నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు.

**- అంతర్జాల సమూహాల ద్వారా అవగాహన**

గర్భిణీ స్త్రీలలో చైతన్యం కల్పించేందుకు వినూత్న పద్ధతులను అనుసరించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణీలతో ప్రత్యేక సుఖ ప్రసవ ప్రేరణ సమూహాలను (వాట్సాప్ గ్రూపులు)ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజూ ఉదయం వారికి యోగాసనాలు నేర్పించడం ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించి, శస్త్రచికిత్సల అవసరం లేకుండా ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలకు అనవసర ఆసుపత్రి ఖర్చులు తప్పుతాయని ఆయన వివరించారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలుసిబ్బంది సమయపాలన పాటించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రతి ఒక్కరూ విధుల్లో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు హాజరుకాని ఒడ్డుగూడెం ఆరోగ్య ఉపకేంద్ర సిబ్బందికి తక్షణమే వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశారు. వైద్యశాలలో అనారోగ్య కారణాలతో సెలవులో ఉన్న నర్సింగ్ అధికారి దరఖాస్తుపై వాకబు చేయాలని ఆదేశించారు.

**- ప్రజలకు చేరువగా వైద్య సేవలు**

వైద్యశాలకు వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు, బాలింతలకు మరియు పసిబిడ్డలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఆశా కార్యకర్తలు, నర్సింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఔషధాల పంపిణీ, ప్రయోగశాల పరీక్షలు మరియు పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రిషిత, ఆరోగ్య పర్యవేక్షకులు భద్రమ్మ, రాజు, శ్రీనివాస్ ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బోనకల్ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో అత్యవసర తాత్కాలిక సిబ్బందిగా 10 మందిని ఎంపిక

**బోనకల్, ప్రభాతవార్త:** బోనకల్ పబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయం



పరిధిలోని బోనకల్ చింతకాని మండలాలకు అత్యవసర విద్యుత్ సేవలు అందించడం కొరకు బుధవారం నాడు 10 మందిని మధిర డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు తీసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ బోనకల్ చింతకాని మండలాలలో ఎటువంటి అత్యవసర సమయంలోనైనా విద్యుత్ శాఖ వారితో కలిసి ఈ పదిమంది విధులు నిర్వహిస్తారని మెరుగైన విద్యుత్ సేవలు అందించడం కొరకు ఏర్పాటు చేశామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సబ్ డివిజన్ ఇంజనీర్ వై.వి ఆనంద్ కుమార్ బోనకల్ మరియు చింతకాని ఏఈలు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముష్టి కుంట్ల యువకుడికి ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల ఆహ్వానం



**బోనకల్, ప్రభాతవార్త :**
మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కొమ్ము రవికి 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల నుంచి ప్రత్యేక ఆహ్వానం అందింది. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి అభివృద్ధి లక్ష్యంగా శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జూన్ 6, 7 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమహేంద్రవరం నగరంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా ఈ మహాసభలు జరగనున్నాయి. దేశ విదేశాల నుంచి ప్రముఖ కవులు, రచయితలు, సాహితీవేత్తలు పాల్గొననున్న ఈ ప్రతిష్టాత్మక సభలకు మండలానికి చెందిన రవి కి ఆహ్వానం రావడం విశేషంగా మారింది. ఈ సందర్భంగా పలువురు సాహిత్యాభిమానులు, విద్యావేత్తలు, గ్రామస్తులు కొమ్ము రవిని అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# నూతన తహసీల్దార్‌గా కె. సునీత ఎలిజబెత్ బాధ్యతల స్వీకారం



**ఎర్రుపాలెం మే 13 , ప్రభాతవార్త:**
ఎర్రుపాలెం మండల నూతన తహసీల్దార్‌గా శ్రీమతి కె. సునీత ఎలిజబెత్ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఖమ్మం కలెక్టరేట్ నుండి ఎర్రుపాలెంకు వచ్చిన ఆమె తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వకంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమ్దె మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన మరియు సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా చేరవేసే దిశగా ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.

## పేటకు హార్టికల్చర్ కళాశాల: ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, మే 13 ప్రభాతవార్త:*

ఎన్నికల సమయంలో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు హార్టికల్చర్ కళాశాలను అశ్వారావుపేటకు తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. మండలంలోని నారంవారిగూడెం సమీపంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో ఎమ్మెల్యే జారె విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తన



బాధ్యతగా భావించి నిరంతర కృషి ఫలితంగానే ఈ కళాశాల మంజూరు సాధ్యమైందన్నారు. ఈ హార్టికల్చర్ కళాశాల ప్రారంభోత్సవం రేపు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఘనంగా జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని పలు జిల్లాల రైతులు వ్యవసాయ అధికారులు వ్యవసాయ నిపుణులు హాజరు కానున్నారని చెప్పారు. అదేవిధంగా వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి ఆధునిక సాగు విధానాలు రైతుల ఆదాయ వృద్ధికి సంబంధించిన అంశాలపై రేపు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హార్టికల్చర్ కళాశాల ఏర్పాటుతో అశ్వారావుపేట ప్రాంత యువతకు నాణ్యమైన వ్యవసాయ విద్య అందుబాటులోకి రావడంతో పాటు రైతులకు సాంకేతిక పరిజ్ఞానం మరింత చేరువ అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రైతు ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐయుకెఎస్ జాతీయ నాయకులుగా అమర్లపూడి

*దమ్మపేట, మే 13 ప్రభాతవార్త:*

ఇల్లందు పట్టణంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభల నూతన కార్యవర్గంలోకి అమర్లపూడి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమర్లపూడి జాతీయ కమిటీలోకి తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు వీరబాబు, లింగాలపల్లి సర్పంచ్ ఊకే అప్పారావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ముత్యాలరావు తెలిపారు. రైతన్న పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం రైతాంగ సమస్యలపై పోరు నడుపుతున్నారని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.



## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, మే 13 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అచ్యుతాపురం, దిబ్బగూడెం గ్రామాలలో బుధవారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో అత్యంత వైభవంగా జరిగిన బొడ్రాయి ప్రతిష్ఠలు, అభయాంజనేయ స్వామి, ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలలో జారె స్వామివార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



## ప్రతి రైతు శాస్త్రవేత్త కావాలి

### రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో శాస్త్రవేత్తలు

*అశ్వారావుపేట రూరల్, మే 13 ప్రభాతవార్త:*

ప్రతీ రైతు శాస్త్రవేత్త కావాలని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అనంతారం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా రైతులకు 6 ముఖ్య అంశాలైనటువంటి యూరియాని తక్కువగా వినియోగించడం, తక్కువగా రసాయనాలను వాడడం, పంట వైవిద్యీకరణ, భూగర్భ జలాలను సంరక్షి ంచుకోవడం, సేంద్రియ వ్యవసా యం చేపట్టడం వంటి అంశాలపై ఎంతో క్షుణ్ణంగా అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేయా లని, అదేవిధంగా ఈ వానా కాలాన్ని పురస్కరించుకొని ఇలాంటి కార్యక్ర మం చేపట్టినందుకు వారు ఎంతగానో సంతోషించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ నీలిమ, డాక్టర్ క ష్ణతేజ, సర్పంచ్ అనూష దేవి, సెక్రటరీ విజయలక్షి ్మ, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి సూరిబాబు, రైతులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో 100కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

*అశ్వారావుపేట అర్బన్, మే 13 ప్రభాతవార్త:*

స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు ఎఎసఆర్ నగర్ కాలనీలో



బుధవారం 100కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కాలనీలో విద్యుత్ సమస్య నేపధ్యంలో సమస్య తెలుసుకున్న ఎమ్మెల్యే జారె అధికారులతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. ఇందుకు గాను ఎమ్మెల్యే జారెకి, మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ రమేష్, మున్సిపల్ కమీషనర్ దిలీప్‌రెడ్డికి, విద్యుత్ ఎఇ వెంకట్, వార్డు కౌన్సిల్సర్ మిండా హరిబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

## రైతు వేదికలో విద్యా వారోత్సవాలు

### పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*అశ్వారావుపేట టౌన్, మే 13 ప్రభాతవార్త:*

విద్యా వారోత్సవాల్లో భాగంగా స్థానిక రైతు వేదికలో బుధవారం సర్పంచులకు వర్క్ షాప్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సర్పంచుల పాత్ర చాలా కీలకమైనదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలపడాలంటే సర్పంచులు క్రియాశీల పాత్ర పోషించాలని తరచుగా పాఠశాలల సందర్శన చేయాలని పాఠశాల అవసరాలు తీర్చాలని సూచించారు. బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆలోచనతో ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. దానికి తగిన సర్కిల్ సహకారం సర్పంచ్‌ల నుండి అందినట్లయితే ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కిషోర్, ఎంఇఓ ప్రసాదరావు, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.






## రైతు సదస్సులో సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

*అశ్వారావుపేట అర్బన్, మే 13 ప్రభాతవార్త:*



అశ్వారావుపేటలో గురువారం నిర్వహించే ఆయిల్ ఫామ్ రైతు సదస్సులో సమస్యల పరిష్కారంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టి పెట్టాలని ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి కె పుల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో డ్రిప్‌లు కాలిపోతు న్నాయని, టన్ను పామాయిల్ గెలలకు రూ.25వేలు మద్దతు ధర ప్రకటించాలని, పేటలో 60 టిపిహెచ్ సామర్థ్యంతో ఫ్యాక్టరీ నిర్మించాలని, పామాయిల్ తోటల్లో నుండి వెళ్లే విద్యుత్ లైన్‌లు తొలగించాలని, ఖమ్మం బ్రాండ్ పేరుతో పామాయిల్ మార్కెటింగ్ ప్రారంభించాలని కోరారు.

## ప్రాథమిక దశలోనే నైపుణ్యతను పెంపొందించుకోవాలి

*తల్లాడ, మే 13, ప్రభాతవార్త*

వాలీబాల్ క్రీడాకారులు ఆటలో ప్రాథమిక దశలోనే నైపుణ్యతను పెంపొందించుకోవాలని వాలీబాల్ జిల్లా కోచ్ నాగరాజు కోరారు. స్థానిక



వాలీబాల్ క్రీడా మైదానంలో క్రీడాకారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా తల్లాడలో భవిష్యత్తులో వాలీబాల్ జట్టుకు గుర్తింపు తెచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గోవిందా రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో దారావత్ కృష్ణ, గోపాల్‌రెడ్డి, జివిఆర్, చల్లా వెంకటి, పెరిక శ్రీను, షేక్ మెహరాజు, తోట సంపత్, సురేష్, మనోజ్, అక్షయ్, అరుణ్, రవితేజ, యాసిన్ పాల్గొన్నారు.

## పినపాక ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయండి

*తల్లాడ, మే 13, ప్రభాతవార్త*

పినపాక గ్రామపంచాయితీకి త్వరలో మంజూరు చేసే ఇళ్ళకు ప్రాధాన్యత కల్పించాలని సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఎమ్మెల్యే దంపతులు మట్టా రాగమయి దయానంద్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం హైద్రాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే దంపతులను వారి గృహంలో కలసి పినపాక పంచాయతీలో గృహాలు నిర్మించుకునే లబ్దిదారుల సంఖ్య ఎక్కువ ఉందని, గతంలో పూర్తి స్థాయిలో ఇళ్ళు మంజూరు కాకపోవడంతో లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ళ కోసం ఎదురు చూస్తున్నారని ఎన్నికల సమయంలో మీరు కూడా హామి ఇచ్చారని గుర్రం ఎమ్మెల్యేకు గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన వారు ఇందిరమ్మ ఇళ్ళ మంజూరులో పినపాకకు అధిక ప్రాధాన్యత కల్పిస్తామని హామి ఇచ్చారు.



## 20వ వార్డ్ లో ఉత్తీర్ణులైన టెన్త్ క్లాస్ విద్యార్థులకు అభినందన

### విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు అందజేత

### ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కాపా మురళీకృష్ణ

*వైరా టౌన్ మే 13 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ లోని 20 వార్డులో ఇటీవల పదవ తరగతి ఫలితాలలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు ఆ వార్డు కౌన్సిలర్ ఉండ్రు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్రీ శ్యాంబాబు,డాక్టర్ మురళీకృష్ణ అందజేశారు. ముందుగా



వారిని ఘనంగా శాలువతో సన్మానించారు.అనంతరం వారిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మరింత విద్య మెరుగు పరుచుకునేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ కొలువులు సాధించాలని ఆకాంక్షించారు.అలాగే డాక్టర్ కాప మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాదు ఇష్టంగా చదివితే మీ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోధించుతారని అన్నారు. అలాగే మీ తల్లిదండ్రుల కష్టం వృధా చేయకుండా ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయుల పెనుగొండ ఉపేందర్, జోన్ చైర్మన్ చింతోజి నాగేశ్వరావు,వంకడూత్ బిక్యా, తేజవత్ నాగేశ్వరావు, హుస్సేన్, పృధ్వి, దుర్గా నాయక్, దర్గయ్యా, రమేష్, తేజావత్ బాల్యా, గోపి, నాగేశ్వరావు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## క్రిమినల్ కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే

### తనపై తప్పుడు కేసులు పెట్టారు

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

*వైరా టౌన్ మే 13 (ప్రభాతవార్త)*

హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు హాజరైన వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ తో పాటు న్యాయవాది ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు కాన్సిరాం నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు చందర్ నాయక్ లు హాజరయ్యారు.గత ప్రభుత్వ హయాంలో నమోదైన క్రిమినల్ కేసుకు సంబంధించి వారు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3 టోన్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసు కు సంబంధించిన విచారణకు హాజరయ్యారు వైరా శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ. ఈ కేసులు రాజకీయ ప్రేరేపితమని,గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ ఒత్తిడి మేరకు తమపై తప్పుడు కేసులు పెట్టారని పేర్కొన్నారు. ప్రజా క్షేత్రంలో అనునిత్యం ప్రజల అభివృద్ధి కోసం మాత్రమే గత ప్రభుత్వంలో పోరాటాలు చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి వెంట న్యాయవాదులు విశ్వేశ్వరరావు, ఎల్లంకి వెంకటేశ్వరరావు,గూగులోతు కృష్ణ ,అర్జున్ రావు తదితరులు ఉన్నారు.



## మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్పంచులకు విద్య పైఅవగాహన

### సదస్సు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన బోధన చేయాలి

### మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

*వైరా టౌన్ మే 13 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలలో భాగంగా ఈరోజు వైరా మండల విద్యాశాఖ, మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్పంచులకు వైరాలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద విద్య పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ అవగాహన సదస్సులో



వైరా మున్సిపాలిటీ చైర్మన్ డా. కాపా చంద్రకళ మాట్లాడుతూ ప్రతి సర్పంచి తల్లిదండ్రులతో సత్సంబంధాలను కలిగి విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి తోడ్పడాలని అలా అని ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టేటు వంటి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, మరియు తెలంగాణ పబ్లిక్ స్కూల్ వంటి పాఠశాలల తో పాటు ఈ విద్యా సంవత్సరం ఉదయం ఒకటి నుండి ఇంటర్మీడియట్ వరకు అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని. అలాగని మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వారికి కూడా అందజేస్తున్నారని. అలాగే 22 వస్తువులతో కూడిన ఎడ్యుకేషన్ కిట్ ని కూడా త్వరలో విద్యార్థులకు అందజేయనున్నదని. గ్రామ ప్రథమ పౌరులుగా గ్రామంలో ఉన్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైనటువంటి ఆహారం, క్రమశిక్షణ ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులతో కూడిన బోధనను కలిగి ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రతి ఒక్కళ్ళకి నమ్మకం కలిగించి విద్యార్థులు నమోదును పెంచుటకు కృషి చేయాలని వివరించారు. అలాగే గ్రామాలలో ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల పట్ల మరియు యువతలో వచ్చేటువంటి మార్పును గమనిస్తూ ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల్లో సెల్ మరియు డ్రగ్స్ పట్ల కలిగే వ్యామోహాలకు దూరంగా ఉండేటట్టు చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీ సక్రియ, ఎంపీఓ రాజేశ్వరి, ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొంతబోయిన సత్యనారాయణ, జి మాధవరావు, ఏ ఏ పీ సి చైర్మన్లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్..

*కూసుమంచి, మే 13 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని పాలేరులో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సీపీ సునీల్ దత్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో కాంటాలు, గోనె సంచులు, లోడింగ్, హమాలీలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు రైతులకు ఎక్కడా ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. తడిసిన ధాన్యం కూడా ప్రభుత్వం సూచించిన విధంగా కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరూ అధైర్య పడొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు, తహసీల్దార్ సైదులు, ఆర్ ఐ జ్యోతి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.






## సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్ ను అభినందించిన కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ

*కామేపల్లి, మే 13 ప్రభాతవార్త:*

సుడా చైర్మన్ గా నియమితులైన మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గా ప్రసాద్ ను కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం కలిసి పుష్పగుచ్చం అందించి



శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎం పీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉండగా అధికారంలోకి తీసుకురావడానికి దుర్గాప్రసాద్ ఎంతగానో కృషి చేశారని అన్నారు.పార్టీకి వారు అందించిన సేవలు అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, గాదె రాంబాబు, బానోతు దేవిలాల్, కిన్నెర నాగయ్య, ఏపూరి మల్లికార్జున్, అజ్మీర శివ, వరికొల్లు సైదులు, ఆలోత్ శివ, ఆలోత్ మోహన్, దేవేండ్ల నాగేశ్వరరావు, అజ్మీర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల చేరిక లో సర్పంచులు కీలకం

### విద్యార్థులకు 21 రకాల వస్తువులకి పంపిణ

### ఎంఈఓ జయరాజు

*కారేపల్లి మే 13 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల చేరికలు సర్పంచులు కీలకంగా బాధ్యతలు నిర్వర్తించాలని మండల విద్యాశాఖ అధికారి ఎన్ జయరాజ్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులపాలనలో విద్యాశాఖ వారోత్సవాల్లోభాగంగా బుధవారం మండల సర్పంచుల ఒకరోజు శిక్షణా కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి డి జయరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం 21 రకాల వస్తువుల కిట్టును పంపిణీ చేస్తుందన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం సమకూర్చిందని కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వం ఉపాధ్యాయులు బోధిస్తున్నారన్నారు. ఉచితంగా పుస్తకాలు దుస్తులు అల్పాహార పథకం మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు, అలాగే పాఠశాలల అభివృద్ధిలో సర్పంచులు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. సర్పంచులు తమ గ్రామాల్లోని పాఠశాలల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన పిల్లలను బడికి పంపేలా తల్లిదండ్రులను ఒప్పించడం వంటి బాధ్యతలను చేపట్టాలన్నారు.గ్రామస్తులకు సర్పంచులతో ఉండే సత్సంబంధాలను కారణంగా ప్రభుత్వ పాఠశాలల పై ప్రజల్లో నమ్మకాన్ని పెంచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. అన్నారు. ప్రైవేట్ బడులకు దీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దడంలో సర్పంచులు క్రియాశీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యురాలు పోలంపల్లి సర్పంచ్ హేమలత సర్పంచుల సంఘం అధ్యక్షులు రంజిత్ కుమార్ కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎలియట్ ప్రేమ్ కుమార్ ,మాస్టర్ ట్రైనర్స్ బి శ్యామ్లాల్ ఎల్ లక్ష్మణ్ గా గ్రామపంచాయతీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# మన బడి మన బాధ్యత నినాదంతో విద్యా వారోత్సవాలు...

## - పాఠశాలలో నూరు శాతం నమోదుకు తల్లిదండ్రులు కృషి చేయాలి...

## - విద్యా వారోత్సవాల్లో ఎంఈఓ రాజేశ్వరరావు...

**సత్తుపల్లి మే 13 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమంలో భాగంగాసత్తుపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలు సందర్భంగా సర్పంచ్, మున్సిపల్ కౌన్సిలర్స్ ల అవగాహన కార్యక్రమం మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం, డిజిటల్ విద్యా విధానాల అమలు, సమాజ భాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధి వంటి అంశాలపై మండల విద్యాశాఖ అధికారి ఎన్ రాజేశ్వరరావు విస్తృతంగా చర్చించారు. పాఠశాలల్లోప్రస్తుతం ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్స్, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం, ఎల్ ఈ పి, డిజిటల్ క్లాస్‌రూమ్స్, పి ఎం శ్రీ, పాఠశాలలు వంటి పలు వినూత్న విద్యా కార్యక్రమాలు విజయవంతంగాజరుగుతున్నాయని మండల విద్యాశాఖ అధికారి యన్ రాజేశ్వరరావు తెలిపారు. ముఖ్యంగా ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సి ఆర్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆంగ్ల పఠన నైపుణ్యాలనుపెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లువివరించారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలల విద్యార్థుల కోసం లెవెల్ ఎల్ ఈ పి కార్యక్రమం ద్వారా ప్రత్యేక బోధన అందిస్తు ఎస్ ఎస్ సి ఫలితాలలో మెరుగుదల సాధించేందుకు నిరంతర కృషి కొనసాగుతోందని చెప్పారు.ప్రతి పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్‌ను



ప్రోత్సహిస్తూ ఇంటర్నెట్ సదుపాయం, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, ఖాన్ అకాడమీ ఇతర డిజిటల్ రిసోర్స్‌లనువినియోగిస్తున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, త్వరలో ప్రారంభమయ్యే బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, 21 వస్తువులతో కూడిన ఎడ్యుకేషనల్ కిట్, ఉచిత యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, షూస్, బెల్టులు, టైలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు కౌన్సిలర్స్, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరింత సహకరించాలని, విద్యార్థుల నమోదును పెంచేందుకు గ్రామ స్థాయిలో చైతన్యం కల్పించాలని ఎంఈఓ రాజేశ్వరరావు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె నరసింహా, ఎంపీడీఓ సిహెచ్ నాగేశ్వర రావు, జే వి ఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గోపి, కాంప్లెక్స్ చైర్మన్ శైలకుమారి, ఎంపీ ఓ జ్యోత్స్నాదేవి ,మండలంలోని సర్పంచులు, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిఏరియా బీసీ, ఓబీసీ లైజనింగ్ అధికారిగా రామకృష్ణ...

## - సన్మానించిన ఐఎన్టీయూసీ నేతలు...

**సత్తుపల్లి మే 13 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ లో విధులు నిర్వహిస్తున్న మేనేజర్ బుడగం రామకృష్ణను సత్తుపల్లి, కొత్తగూడెం, సింగరేణి ఏరియా ల బీసీ, ఓబీసీ, లైజన్ అధికారిగా నియమిస్తూ సింగరేణి యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా సింగరేణి సత్తుపల్లి ఏరియా కిష్టారం ఓపెన్ కాస్ట్ మేనేజర్ కార్యాలయంలో ప్రాజెక్ట్ మేనేజర్ బుడగం రామకృష్ణ ను ఏరియా బీసీ ఓబీసీ లైజన్ అధికారిగా నియమింపబడ్డ సందర్భంగా ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో బుధవారం ఏరియా ఐఎన్టీయూ సీనాయకులు తీగల క్రాంతికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థలో అవినీతి , అక్రమాలకు తావు లేకుండా నీతి , నిజాయితీ , నిబద్ధత , కార్మికుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి క్రమశిక్షణ , పట్టుదల గల అధికారి బుడగం రామకృష్ణ ను సత్తుపల్లి , కొత్తగూడెం ఏరియా బీసీ లైజనింగ్



అధికారిగా నియమిస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీచేయడం అభినందనీయమైన అంశం అని సత్తుపల్లి ఏరియా ఐఎన్టియుసి జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ అన్నారు. ఈ నియామకానికి సహకరించిన సింగరేణి బిసి ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి నల్లపూరి రమేష్ , ఇతర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి శ్రీనివాస్ , ఐఎన్టీయూసీ కాంట్రాక్ట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ షేక్ బాజీ , నాయకులు దొంతిమళ్ల శ్రీనివాస్ , రాజశేఖర్ , రాంసింగ్ , నజీర్ , యాకూబ్ , కోటి , బుక్క శ్రీనివాస్ , బావ రమేష్ , షణ్ముఖ చారి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

## - మాజీ ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి, మే 13, ప్రభాతవార్త:**

రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండిపడ్డారు. వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యంపై రైతులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వ తీరును తీవ్రంగా విమ. పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సండ్ర పాల్గొని మాట్లాడుతూ మార్చి నెలలోనే వరికోతలు ప్రారంభమైనప్పటికీ, రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని, బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు చేపట్టిన తర్వాతే హడావుడిగా కొనుగోళ్లు ప్రారంభించిందన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ రైతులు పడుతున్న బాధలను తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడంతో 70 శాతం వరి ప్రైవేట్ మిల్లర్లకు అమ్ముకోవాల్సి వచ్చిందని, మిల్లర్లు బస్తాకు 12 కేజీల వరకు తాలు తీసి రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు క్వింటాకు రూ.800 వరకు నష్టపోతున్నారని తెలిపారు. రైతు భరోసా, గన్ని బ్యాగులు, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, బస్తాలు ఇవ్వాలన్నా, కాంట వేయాలన్నా పార్టీలు చూస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. కేసీఆర్ హయాంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి గింజ



కొనుగోలు చేసి రైతాంగానికి అండగా నిలిచామని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతోందన్నారు. అనంతరం ఎమ్మార్వోకు మెమోరాండం అందజేశారు. ఐకేపీ ఏపీఎంను కలిసి గత 50 రోజులుగా ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని సండ్ర స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ హరికృష్ణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, కల్లూరు ఏఎంసీ మాజీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, కోటగిరి సుధాకర్ రావు,పెనుబల్లి సర్పంచ్ పాప, తాళ్ళపెంట సర్పంచ్ నారపోగు శారద, లక్కినేని అలేఖ్య వినీల్, చెలికాని నీలాద్రి బాబు, కోట ప్రభాకర్, కోమటి ప్రసాదు, వంగా చిన్న పండు, కారాయిగూడెం సహకార సంఘం మాజీ అధ్యక్షు లు చింతనిప్పు.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# కల్లూరులో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**కల్లూరు, మే 13, ప్రభాతవార్త:**




రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని శాస్త్రవేత్తలు రైతులను కోరారు. కల్లూరు లోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్తలు హాజరై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని పంటల సాగుపై యాజమాన్య పద్ధతుల పై అవగాహన కల్పించారు .వానాకాలం పంటలు సాగుకు సిద్ధంగా ఉండాలని మార్కెట్లో ఉన్న పంటలను వరి వంగడాలను సిద్ధం చేసుకోవాలని కోరారు. పంటల్లో చీడ పీడల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజాదేవి మున్సిపాలిటీ మోహన్ నాయక్ శాస్త్రవేత్తలు శ్రీజన్ ,టి శ్రవణ్, వ్యవసాయ శాఖ అధికారి రూప ఏఈవోలు దీపిక, రమణ, కౌన్సిలర్లు నాగమణి ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**కల్లూరు, మే 13, ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాశాఖ అధికారి నివేదిత అన్నారు. కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో మండల స్థాయి విద్యా వారోత్సవాలు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ మాట్లాడుతూ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని, అన్ని సామాజిక వర్గాల పేద ప్రజలకు ఎంతో అవకాశం గా ఉందని పేర్కొన్నారు. గ్రామ, పట్టణ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

# వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కల్లూరు మున్సిపల్ చైర్మన్

**కల్లూరు, మే 13, ప్రభాతవార్త:**

కల్లూరు పట్టణం లోని రుక్మిణి ఫౌండేషన్, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి ఏనుముల రుక్మిణి రాము యాదవ్ 32వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ ఎనుముల దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్ రాంబాబు , టీడీపీ పార్టీ నాయకులు కట్టా గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అడ్మిషన్ లు పెంచేందుకు సర్పంచ్ లు సహకరించాలి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**

*నేలకొండపల్లి, మే 13 ప్రభాతవార్త:*

202627 విద్యా సంవత్సరంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ లను మరింత పెంచేందుకు గ్రామ సర్పంచ్ లు సహకరించాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. విద్యా వారోత్సవాలలో భాగంగా బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యా కార్యక్రమాల పై గ్రామ సర్పంచ్ లకు అవగాహకార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలోస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని వసతులు, మౌలిక సదుపాయాలను గురించి గ్రామ సర్పంచ్ లకు వివరించారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఏకైక మోడల్ డిగ్రీ కళాశాల అని చెప్పారు. రూ.13 కోట్ల నిధులతో నిర్మించిన కళాశాల భవనం, బాల, బాలికలకు వేర్వేరు వసతి గృహాలు క్యాంపస్ లోనే ఉన్నాయని చెప్పారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, అధునాతన సైన్స్ ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలతో పాటు సంతూర్, మలబార్, విప్రో వంటి ప్రైవేట్ స్కాలర్‌షిప్‌లకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. మెరుగైన సౌకర్యాల వల్ల ఈ ఏడాది అడ్మిషన్లు గత ఏడాది కంటే గణనీయంగా పెరిగాయని చెప్పారు. ఈ ఏడాది భౌతిక శాస్త్ర విభాగంలో జాతీయ సదస్సు నిర్వహించామని, మార్చిలో గువ్వలగూడెంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించామని ఆమె చెప్పారు. హైదరాబాదులో ఆపద మిత్ర శిక్షణ, మేడారం సమ్మక్క సారక్క జాతరలో విద్యార్థులు స్వచ్ఛంద సేవలు అందించారని వివరించారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వివిధ విశ్వవిద్యాలయాల్లో పీజీ సీట్లు సాధించిన విద్యార్థులను సన్మానించారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల బ్రోచర్ ను సర్పంచులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ౖ, గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ రావెళ్ళ జ్యోతి, కొత్తకొత్తూరు సర్పంచ్ గ్రామ సర్పంచ్ మాలోతు కళావతి, అప్పల నరసింహాపురం గ్రామ సర్పంచ్ మన్నె రాజశ్రీ, చెన్నారం గ్రామ సర్పంచ్ బి.నాగలక్ష్మి ౖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇందిర ఇళ్లను సద్వినియోగం చేసుకోండి

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి, మే 13 ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని ఎస్సీ, బీసీ కాలనీ నందు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఎస్సి, బిసి కాలనీ కి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు రాలు అందిమళ్ల నాగరాణి గృహ ప్రవేశం కు హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లబ్ధిదారురాలుకు నూతన వస్త్రాలను అందజేశారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారురాలు నాగరాణి సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే,ఆచార్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, అన్నదాన కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. అంతేగాక, మండలం లోని వివిధ గ్రామాల పలు కుటుంబాలను ఆయన సందర్శించి నూతన వధువరులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, ఆచార్లగూడెం సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, రేగూరి హనుమంతరావు, రేగూరి వాసవి, పుసుపులేటి ఉపేందర్, పసుపులేటి శ్రీలత, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, నంబూరి రామారావు, మట్టా దుర్గా ప్రసాదరెడ్డి, జెర్రిపోతుల సత్యనారాయణ, వంగవీటి పవన్, వినోద్, రాయపూడి రోహిత్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజారంలో మిషన్ భగీరథ జల వివాదం

**డబుల్ బెడ్రూం లబ్ధిదారుల హక్కులను కాలరాస్తే సహించం: మందుల రవి, ధనేష్**

*తిరుమలాయపాలెం, మే13(ప్రభాత వార్త)*

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో మిషన్ భగీరథ నీటి తరలింపు అంశం తీవ్ర దుమారం రేపుతోంది. డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం ప్రత్యేకంగా నిర్మించిన తాగునీటి ట్యాంక్ నుంచి ఇతర కాలనీలకు పైపులైన్లు వేసి నీటిని మళ్లించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం సన్నాహాలు చేస్తుండడంపై లబ్ధిదారులు భగ్గుమంటున్నారు. ప్రభుత్వం నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూం గృహాలకు తాగునీటి అవసరాల దృష్ట్యా ప్రత్యేకంగా ఈ ట్యాంక్ ఏర్పాటు చేసినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం కాలనీలో నివసిస్తున్న కుటుంబాలకే తాగునీరు సరిపోవడం లేదని, ఈ దశలో నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తే తమ గొంతు ఎండిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం మిషన్ భగీరథ పథకం ప్రధాన ఉద్దేశానికే తూట్లు పొడిచేలా ఉందని, లబ్ధిదారుల ప్రాథమిక హక్కులను హరించడమేనని మందుల రవి, ధనేష్ తీవ్రంగా మండిపడ్డారు. "మిషన్ భగీరథ జలాలు మా జీవనాధారం మా హక్కు. దాన్ని వేరే కాలనీలకు తరలిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు" అంటూ వారు హెచ్చరించారు. ఒకవేళ కేటాయించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో లబ్ధిదారులు నివాసం ఉండకపోతే, వారికి నోటీసులు జారీ చేసి అర్హులైన ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి కేటాయించాలి తప్ప, ఇళ్లను ఖాళీగా ఉంచి నీటిని మాత్రం తరలించడం అన్యాయమని, అది క్షమించరాని దుర్మార్గమని వారు స్పష్టం చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని నీటి తరలింపు ప్రతిపాదనను నిలిపివేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని డబుల్ బెడ్రూం లబ్ధిదారులు డిమాండ్ చేశారు. "మా నీటిని ముట్టుకుంటే మాడు పగులుతుంది" అంటూ గ్రామస్థులు నినాదాలతో హోరెత్తించారు.



## బ్రాంచి పోస్ట్ మాస్టర్స్ ఆల్ ఇండియా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా కణతల గోవిందరావు ఎన్నిక

*నేలకొండపల్లి, మే 13 ప్రభాతవార్త:*

నేషనల్ యూనియన్ ఆఫ్ బ్రాంచి పోస్ట్ మాస్టర్స్ ఆల్ ఇండియా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా కోరట్లగూడెం గ్రామంకు చెందిన బ్రాంచి పోస్ట్ మాస్టర్ కణతల గోవిందరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత మూడు రోజులుగా మైసూర్ లో జరుగుతున్న సదస్సుల సందర్భంగా బుధవారం ఆల్ ఇండియా స్థాయి యూనియన్ కమిటిని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని కోరట్లగూడెం గ్రామానికి చెందిన బ్రాంచి పోస్ట్ మాస్టర్ గోవిందరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కణతల



గోవిందరావు మాట్లాడుతూ తాను యూనియన్ సమస్యల పై క్షేత్ర స్థాయిలో పోరాడతానని పేర్కొన్నారు. బ్రాంచి పోస్ట్ మాస్టర్ ల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తానని చెప్పారు. కణతల గోవిందరావు ఎన్నిక పట్ల యూనియన్ నాయకులతో పాటు, పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.




## ధమ్మాయిగూడెంలో పేరాల వారింట పెళ్లి కళ

**నూతన దంపతులకు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మంగళాశీస్సులు**

*తిరుమలాయపాలెం, మే 13 (ప్రభాత వార్త):*

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ధమ్మాయిగూడెం గ్రామం పెళ్లి సందడితో మార్మోగింది. గ్రామంలోని శ్రీ సాయి గణేష్ ఫంక్షన్ హాల్ వేదికగా పేరాల వెంకన్న బుభమ్మ దంపతుల కుమారుడు మహేష్ బాబు,



పూజితల పరిణయ మహోత్సవం కనులపండువగా జరిగింది. క్రైస్తవ సాంప్రదాయ పద్ధతిలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ శుభకార్యానికి బంధుమిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి సందడి చేశారు. ఈ వేడుకకు పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వధూవరులు మహేష్ బాబు పూజితలను అక్షి ంతలు వేసి మనసారా ఆశీర్వదించారు. నిండు నూరేళ్ల అన్యోన్యంగా, ఆదర్శ దంపతులుగా వర్ధిల్లాలని, వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, సిరిసంపదలతో విరాజిల్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, మండల కార్యదర్శి దేవవరం దేవేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వధూవరుల తల్లిదండ్రులు పేరాల వెంకన్న బుభమ్మ దంపతులు తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి గారితో పాటు బంధుమిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## తురకగూడెంలో రైతులకు అవగాహన సదస్సు

*కూసుమంచి, మే 13 (ప్రభాతవార్త) :*

రైతులు పంట అవశేషాలను కాల్చివేయకుండా కలియదున్నుకోవాలని మండల వ్యవసాయాధికారులు ఏడీఏ సతీష్, ఏవో రామడుగు వాణి కోరారు. బుధవారం కూసుమంచి మండలంలోని తురకగూడెం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే అనర్థాలు వాటిని ఏ విధంగా భూమిలో కలియదున్నాలి అనే అంశంపై రైతులకు వివరించడం జరిగింది. అనంతరం నిషేధిత హెచ్ టీ పత్తి సాగు, విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలు, నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కానీ, మరెవరైనా వ్యక్తులు గాని విత్తనాలను అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్లయితే వ్యవసాయ శాఖ వారికి వెంటనే సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జానీ బాబా, రైతులు పాల్గొన్నారు.



# ప్రతిపల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం

**గ్రామీణ రహదారుల నిర్మాణంతోనే నిజమైన అభివృద్ధి సాధ్యం**

**ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం**

**అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు**

**రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన**



**సుజాతనగర్, మే 13 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని, గ్రామీణ రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం, సర్వారం గ్రామపంచాయతీ పరిధిలోని కంకరమిల్లు నుంచి గోపతండా వరకు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తన నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామానికి బిటి, సిసి రోడ్ల సౌకర్యం కల్పించాలన్నదే తన లక్ష్యమని, అందుకోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అబి .వృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, శక్తివంచన లేకుండా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తన ప్రయాణం సాగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సహకార సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ఎంపీడీవో భారతి, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, పి ఆర్ డిఈ నాగేందర్, ఎంపీఓ శ్రీనివాస్, ఏఓ నర్మదా, ట్రాన్స్కో ఏఈ కిషన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లెనిన్ నాగేందర్, సర్పంచులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యం

**గన్ని బ్యాగులు కొరత, లారీల సమస్య**

**తరుగుపేరుతో 10 కేజీలు మిల్లర్లు కొర్రి**

**అన్నదాతలకు తప్పని కష్టాలు**

**సత్తుపల్లి మే 13 ప్రభాతవార్త**

ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి చెమటోడ్చి పండించిన పంట ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రోజులు తరబడి ధాన్యం నిల్వలతో కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సొసైటీలు, ఐకేపీలు, డీసీఎంఎస్,లు ద్వారా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి దాదాపు నెలరోజులు గడుస్తున్నప్పటికీ రైతులు కేంద్రాలకు తీసుకెళ్లిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని అట్టి కేంద్రాల వద్ద ధాన్యం రోజులు తరబడి నిల్వ లు పెట్టి అన్నదాత అధికారుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. దేశానికి రైతే వెన్నుముక రైతు లేనిదే రాజ్యం లేదు అనే నినాదాలతో పాలకులు, ప్రజా ప్రతినిధులు వేదికలపై ప్రసంగాలు చేస్తారే తప్ప రైతుల్ని పట్టించుకునే నాధుడే లేడని రైతులు, రైతు సంఘాలు ఆరోపిస్తున్నారు.

**రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం...**

సత్తుపల్లి మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆరు సొసైటీ కేంద్రాలు ఆధ్వర్యంలో, ఐకెపి, డీసీఎంఎస్ లా ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దాదాపు నెల రోజులు అవుతున్నప్పటికీ కేవలం రైతుల దగ్గర అతి తక్కువ శాతం ధాన్యాన్ని మాత్రం కొనుగోలు చేశారని, మిగతాది కేంద్రాల్లో, రోడ్లమీద ధాన్యాన్ని నిలవజేసి విక్రయానికి అధికారుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం ఆకాశం కారు మబ్బులతో కమ్ముకొని ఉండటంతో అకాల వర్షం వస్తుందేమో అని భయంతో రైతులు భయం గుప్పెట్లో ఉన్నారు. ధాన్యం కేంద్రాల్లో, రోడ్లమీద ఆరబెట్టి న ధాన్యం ఏ సమయంలోనైనా వర్షం వచ్చినట ్లయితే రైతులు పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలో 40 వేల బస్తాలు సిద్ధంగా ఉన్నాయి....ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ ధాన్యం కింటా రూ 2,389 లు, కామన్ ధాన్యం కింటా ధర రూ 2,369 రూపాయలుగా ప్రభుత్వం ధర కేటాయించింది. మధ్య దళారుల బారిన రైతులు పడకుండా ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరకు ఎంతో ఆశతో అమ్ముదామని ధాన్యాన్ని తీసుకొచ్చి నప్పటికే, గన్ని బ్యాగులు లేవని, మరోవైపు లారీలు రాక ట్రాన్స్పోర్ట్ ఇబ్బందిగా ఉందని , దీనికి తోడు రైస్ మిల్లర్స్ కింటాకు తరుగు పేరుతో 10 కేజీలు కోత విధిస్తున్నారని రైతులు లబోదిబో మంటున్నారు. మండలంలోని కాకర్లపల్లి సొసైటీ, గంగారం సొసైటీ, తుంబూరు సొసైటీ, కిష్టారం, సత్తుపల్లి, రేజర్ల, సొసైటీలలో దాదాపు 40 వేల క్వింటాల ధాన్యం కేంద్రాల్లో, రోడ్లమీద కాంటాలు వేయటానికి నిల్వ ఉంచిరైతులు ఎదురుచూస్తున్నారనివారుపేర్కొంటున్నారు. గన్ని బ్యాగులు కొర్రి, లారీల ట్రాన్స్పోర్ట్ సమస్య, తరుగు పేరుతో రైతుల్ని ఇబ్బంది పెడుతున్న తీరు దీనికి తోడు పకృతి సహకరించగా ఏ సమయంలోనైనా గాలి దుమ్ములు, వర్షాలు సంభవిస్తే రైతులు ఇంతకాలం నుండి ఎదురుచూస్తున్న ఆశలు అడియాసలవితాయని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులువేడుకుంటున్నారు.








## పాల్వంచ క్రీడాకారిణి హర్షికకు గోల్డ్ మెడల్

**పాల్వంచ టౌన్, మే 13,ప్రభాతవార్త :**

హైదరాబాద్‌లో మే 9, 10 తేదీల్లో నిర్వహించిన కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్వంచకు చెందిన క్రీడాకారిణి హర్షిక అద్భుత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఆమె విజయం పాల్వంచ పట్టణానికి గర్వకారణంగా నిలిచింది.ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన హర్షికకు అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు అందించిన కఠిన శిక్షణ, మార్గదర్శకత్వమే ఈ విజయానికి ప్రధాన కారణమని అకాడమీ సభ్యులు తెలిపారు.చిన్న వయస్సులోనే కిక్‌బాక్సింగ్‌లో ప్రతిభ చాటుతూ రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం విశేషమని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా హర్షిక మరిన్ని విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా హర్షికను అకాడమీ సభ్యులు, క్రీడాభిమానులు, పాల్వంచ ప్రజలు అభినందించారు.

## ఈ నెల 15న జాబ్ మేళా

**జిల్లా ఉపాధి అధికారి మాధవి**

**ఖమ్మం విద్యా విభాగం మే 13, ప్రభాతవార్త**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం పోర్ట హోమ్ హెల్త్ కేర్ లో ఉద్యోగాలు కల్పించుటకు మే 15న(శుక్రవారం)ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేర్ టేకర్ (మేల్,ఫీమేల్) (50) ఉద్యోగాలకు 8వ తరగతి నుండి ఇంటర్ వరకు అర్హత గలవారు, 20 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు గల వారు అర్హులని ఎంపికైన వారికి వేతనం 16 వేల 500 నుండి 22 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 50 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు హైదరాబాద్ లో ఉన్నాయని, ఆసక్తి అర్హత నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్, ఆధార్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో, మూడు ఫోటోలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్ ఆర్ సెల్ నెంబర్ 9494730461, 7995553684 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## మణుగూరులో ప్రశాంతంగా పాలిసెట్ పరీక్ష

**మణుగూరు, ప్రభాతవార్త, మే 13:**



పాలిసెట్ అర్హత పరీక్ష మణుగూరులో బుధవారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మండలంలో ఏర్పాటుచేసిన మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 675 మంది విద్యార్థులకు గాను 631 మంది హాజరవగా 44 మంది గైర్హాజరయ్యారు. మణుగూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 117, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 282, ప్రభుత్వ జూ.కళాశాలలో 232 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని పాలిసెట్ పరీక్ష సమన్వయకర్త టీవీవీ.రమణమూర్తి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేయడంతో పాటు బయటి వ్యక్తులు లోపలికి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని పరీక్షా కేంద్రాల వద్ద నిర్వాహకులు చల్లని తాగునీటి వసతిని ఏర్పాటుచేశారు. పరీక్షకు సంబంధించిన విధివిధానాలు విద్యార్థులకు పూర్తిగా తెలవకపోవడంతో చాలామంది పెన్నులు, పెన్సిళ్లు తెచ్చుకోకుండా వచ్చి చివరినిమిషం వరకూ అయోమయానికి గురయ్యారు. కాగా పరీక్ష కేంద్రాలను పోలీసులు, రెవెన్యూ అధికారులతో పాటు ఎంఈఓ స్వర్ణజ్యోతి పరిశీలించినట్లు తెలిపారు.